

# పెద్దపల్లి జిల్లా అధికారులు పది లక్షల అడిగారు...

నా అంగవైకల్యంపై వెటకారంగా మాట్లాడారు..

కాదంటే కలెక్టర్ ఆఫీసులోనే వెంకన్న గుడిలో ప్రమాణం చేస్తా

ఆ అధికారిని కూడా ప్రమాణం చేయమనండి..

ఆశ్రమ పిల్లల కోసం స్థలం ఇవ్వడానికి ఇంతగా వేధింపులు...?

రాష్ట్ర గవర్నర్‌తో పాటు ఢిల్లీలోని మానవ హక్కుల వేదిక,

రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాను..

గోదావరిఖనిలో విలేకరుల సమావేశంలో ఎండిహెచ్డబ్ల్యూస్

ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య సంచలన వ్యాఖ్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త: అయ్యా... నా పేరు పోచంపల్లి రాజయ్య... పుట్టుకతోనే వికలాంగుడిని... ఎంతోమంది అనాధ పిల్లలను చేరదీసి ఒక ఆశ్రమం నడిపిస్తున్నాను... ఆశ్రమానికి నెల కట్టలేని పరిస్థితిలో అప్పటి జిల్లా కలెక్టర్ దేవసేన స్వయంగా మా ఆశ్రమానికి వచ్చి.. ఇక్కడి పరిస్థితి చూసి. మా ఆశ్రమానికి 10 గుంటల స్థలం ఇవ్వాలని అధికారులని ఆదేశించగా...

తాము బస్టాండ్ కు వెళ్లే దారిలో పూర్తిగా తుమ్మ చెట్లు ఉన్న నిరుపయోగంగా ఉన్న సర్వే నెంబర్ 706లో కొంత స్థలం చదును చేసుకుని షెడ్డు నిర్మించుకున్నామని, దాంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది వచ్చి దౌర్జన్యంగా కూల్చివేసి ఆస్తి నష్టం కలిగించి వెళ్లిపోయారని... అప్పటి నుంచి తాను హైకోర్టు చుట్టూ తిరిగి న్యాయం కోసం బతిమిలాడగా... ఆ 10 గుంటల స్థలం ఆశ్రమానికి ఇవ్వాలి అంటూ హైకోర్టు ఆర్డర్ జారీ చేసిందని... ఆ ఆర్డర్ పాస్ కావాలంటే జిల్లా అధికారులు రూ. 10 లక్షలు అడుగుతున్నారని, అంగవైకల్యంతో ఉన్న నేను అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలని గోదావరిఖని గాంధీ నగర్‌లో గల ఎండి హెచ్ డబ్ల్యూ ఎస్ అనాధ పిల్లల ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 17, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# కర్ణాటకలో బంగారం, రాగి అన్వేషణకు సింగరేణికి లైసెన్సు పత్రాల అందజేత

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నుండి లైసెన్స్ పత్రాలు స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

గోదావరి ఖని, ప్రభాత వార్త: సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతిస్తూ జారీచేసిన లైసెన్సులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు అందజేశారు. మంగళ వారం హైదరాబాద్ లోని టీ హబ్ లో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్‌లో వీటిని అందజేశారు.

2లో



## సిరిసిల్ల దళితుల సమస్యలకు కృషి చేస్తా

ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యకు చర్యలు

ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

2లో



# సామాన్యులే బంధూకులు పట్టి సాగించిన చారిత్రక పోరాటం

2లో

## నిజం పాలన అంతరించిన రోజు... నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తరతరాలుగా సాగిన నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించ డానికి... స్వేచ్ఛా వాయు వులు పీల్చుకోవ డానికి సామాన్యులే బందూకులు పట్టి సాగించిన చారిత్రాత్మక పోరా టం అది. ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఈ విజయం. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో జిల్లా ప్రజలు సాయుధ సాయుధ గెరిల్లాలుగా, నాయకులుగా అగ్రభాగాన నిలిచారు. తెలంగాణ విమోచన దినోత్సవం. స్వాతంత్య్రం అనంతరం నిజాం రాజ్యం స్వతంత్ర దేశంగా కొనసాగాలని నాటి రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కోరుకున్నాడు.

# పెద్దపల్లి జిల్లా అధికారులు పది లక్షల అడిగారు...

నా అంగవైకల్యంపై వెటకారంగా మాట్లాడారు..
కాదంటే.. కలెక్టర్ ఆఫీసులోనే వెంకన్న గుడిలో నేను ప్రమాణం చేస్తా...
ఆ అధికారిని కూడా ప్రమాణం చేయమనండి..
ఆశ్రమ పిల్లల కోసం స్థలం ఇవ్వడానికి ఇంతగా వేధింపులు...?
రాష్ట్ర గవర్నర్‌తో పాటు ఢిల్లీలోని మానవ హక్కుల వేదిక,
రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాను..
గోదావరిఖనిలో విలేకరుల సమావేశంలో ఎండిహెచ్ డబ్ల్యూస్
ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య సంచలన వ్యాఖ్యలు...

గోదావరిఖని, ప్రభాతవార్త:

అయ్యా... నా పేరు పోచంపల్లి రాజయ్య... పుట్టుకతోనే వికలాంగుడిని... ఎంతోమంది అనాధ పిల్లలను చేరదీసి ఒక ఆశ్రమం నడిపిస్తున్నాను... ఆశ్రమంకు నెల కట్టలేని పరిస్థితిలో అప్పటి జిల్లా కలెక్టర్ దేవసేన స్వయంగా మా ఆశ్రమంకు వచ్చి.. ఇక్కడి పరిస్థితి చూసి. మా ఆశ్రమం కు 10 గుంటల స్థలం ఇవ్వాలని అధికారులని ఆదేశించగా... తాము బస్టాండ్ కు వెళ్లే దారిలో పూర్తిగా తుమ్మ చెట్లు ఉన్న నిరుపయోగంగా ఉన్న సర్వే నెంబర్ 706 లో కొంత స్థలం చదును చేసుకుని షెడ్డు నిర్మించుకున్నామని, దాంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది వచ్చి దౌర్జన్యంగా కూల్చివేసి ఆస్తి నష్టం కలిగించి వెళ్లిపోయారని... అప్పటినుంచి తాను హైకోర్టు చుట్టూ తిరిగి న్యాయం కోసం బతిమిలాడగా... ఆ 10 గుంటల స్థలం ఆశ్రమం కు ఇవ్వాలి అంటూ హైకోర్టు ఆర్డర్ జారీ చేసిందని... ఆ ఆర్డర్ పాస్ కావాలంటే జిల్లా అధికారులు రూ. 10 లక్షలు అడుగుతున్నారని, అంగవైకల్యంతో ఉన్న నేను అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలని గోదావరిఖని గాంధీ నగర్ లో గల ఎండి హెచ్ డబ్ల్యూ ఎస్ అనాధ పిల్లల ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్బులో జరిగిన విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్నాడు. పెద్దపల్లి జిల్లా అధికారులు హైకోర్టు ఆర్డర్ ఇంప్లిమెంటేషన్ కోసం 10 లక్షలు ఇవ్వాలని వేధిస్తున్నారని, ఇదే గనుక అబద్ధమైతే... రేపు పొద్దున్నే కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో గల వెంకటేశ్వర స్వామి గుడిలో నేను ప్రమాణం చేస్తాను.... కాదని వాళ్ళని ప్రమాణం చేయమనండి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అంగవైకల్యం అని కూడా చూడకుండా వెటకారంగా మాట్లాడారని, నా ఆత్మ గౌరవం దెబ్బతీశారని... ఈ విషయంపై ఢిల్లీలోని వికలాంగుల హక్కుల కమిషన్ కు, రామగుండం పోలీస్ కమిషనర్ తోపాటు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి లకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇంతమంది అనాధ పిల్లలను పోషించడం, ఆశ్రమం కు నెల చెల్లించడం కష్టతరంగా ఉందని నా బాధను అర్థం చేసుకున్న గౌరవ హైకోర్టు న్యాయమూర్తి 10 గుంటల స్థలం ఇవ్వమని ఆర్డర్ పాస్ చేస్తే.. గతంలో నాకు జరిగిన నష్టం కు కూడా పరిహారం ఇవ్వమని తీర్పు వెల్లడిస్తే.. వాటిని అమలు చేయకుండా సూటి పోటి మాటలతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా అంగవైకల్యం ను కించపరిచేలా మాట్లాడడం చాలా మనోవే దనకు గురి చేసిందని పేర్కొన్నారు. స్వయంగా జిల్లా అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తే... ఇక నాకు న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇటీవలనే తాను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి విన్నవించగా, అప్పటికప్పుడే జిల్లా అధికారికి ఫోన్ ద్వారా మాట్లాడి ఇంప్లిమెంటేషన్ చేయాలని చెప్పారని, ఆ నమ్మకంతో నేను వెళ్లి కలవగా... మంత్రి శ్రీధర్ బాబు చెబితే ఆయనే భూమి ఇవ్వమని వెళ్లి అడుగు అంటూ వ్యంగ్యంగా మాట్లాడాలని తెలిపారు. సమావేశంలో ఆశ్రమంలోని అనాధ పిల్లలు సైతం పాల్గొన్నారు.



# సామాన్యులే బంధూకులు పట్టి సాగించిన చారిత్రక పోరాటం..

## నిజాం పాలన అంతరించిన రోజు...

## నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** తరతరాలుగా సాగిన నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించడానికి... స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి సామాన్యులే బందూకులు పట్టి సాగించిన చారిత్రాత్మక పోరాటం అది. ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఈ విజయం. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో జిల్లా ప్రజలు సాయుధ సాయుధ గెరిల్లాలుగా, నాయకులుగా అగ్రభాగాన నిలిచారు. తెలంగాణ విమోచన దినోత్సవం. స్వాతంత్ర్యం అనంతరం నిజాం రాజ్యం స్వతంత్ర దేశంగా కొనసాగాలని నాటి రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కోరుకున్నాడు. అందుకు స్వతంత్ర భారతదేశంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించింది. రెండు ప్రభుత్వాలు నిర్యుద్ధ సంధి చేసుకున్నాయి. కానీ ఉధృతంగా సాగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం రాచరికపు పునాదులను కదిలించింది. నాటి పోరాటంలో ఉవ్వెత్తున ఉద్యమించి తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన రైతాంగంలో గాని, వెట్టి చాకిరిని ప్రతిఘటించిన పేదలు, వృత్తిదారులు అత్యాధికులు దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల ప్రజలే, నైజాం రాచరికం కూలిపోయి, ఇండియన్ యూనియన్లో తెలంగాణ విలీనమైతే, భూస్వామ్య దోపిడి అంతమవుతుందని ఆశించారు. కుల వివక్ష అంతమై తమను సైతమనుషులుగా చూసే మరో సమాజ నిర్మాణం జరుగుతుందని నమ్మారు. అందుకే ఇండియన్ " యూనియన్ లో విలీనాన్ని స్వాగతిం చారు. ఆశలడియాసలైన ఈ ఘడియల్లో ప్రజలకు కావల్సింది. సామాజిక న్యాయం, సమస్యల పరిష్కారం. అందు కోసం పోరాడే రాజకీయ శక్తులు అంతే తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలు కావు. ఈ చరిత్ర తెలిసిన వారేవరికైనా సెప్టెంబర్ 17ను పాలకులు అధికారయుతంగా విలీన దినోత్సవంగా నిర్వహించడానికి ఎందుకు సిద్ధంగా లేరో సులభంగానే అర్థమవుతుంది. ఆ పోరాట స్మృతి. నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినంగా పాటిస్తారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకు బ్రిటీష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ. మరాఠ్వాడ. కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతుంది. ఒక వైపు దేశ్ముఖ్, జాగిర్దారులు దొరల వెట్టి చాకిరి లో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడు. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు. ఉస్మాన్ అలీఖాన్ భారతదేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై, చర్య తీసుకోక తప్పదని నాటి హ హోంమంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నాడు. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించాడు. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారతసైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఈ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకుస్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి. చరిత్రను గుర్తిస్తూ ఈ రోజున అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అందులో ఒక్కో రాజకీయ పార్టీది ఒక్కో వాదన . పువ్వు గుర్తు వారు విమోచన దినం అని,కమ్యూనిష్టులేమో విలీన దినం మజ్లీస్ పార్టీ విద్రోహదినం అని పేర్కొంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం అని పేర్కొంటున్నారు.







# కర్ణాటకలో బంగారం, రాగి అన్వేషణకు సింగరేణికి లైసెన్సు పత్రాల అందజేత

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నుండి లైసెన్స్ పత్రాలు స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**గోదావరి ఖని, ప్రభాత వార్త:** సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతినిస్తూ జారీచేసిన లైసెన్సులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు అందజేశారు. మంగళ వారం హైదరాబాద్ లోని టీ హబ్ లో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్ లో వీటిని అందజేశారు. గత మార్చి నెలలో కేంద్ర గనుల శాఖ నిర్వహిం చిన కీలక ఖనిజాల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ పనిని దక్కించుకుంది. దీనికి సంబంధించిన లైసెన్సు, సర్టిఫికెట్లను మంగళ వారం కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కీలక ఖనిజ రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలన్నారు. దేశంలో కీలక ఖనిజ రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపా యలను కేటాయించిందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణకు వేలంపాటలో విజే తలైన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. వెంటనే అన్వేష ణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండి తో పాటు తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియా లజీ శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, సింగరేణి డైరెక్టర్ (పి.పి) కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ ఆర్ అండ్ డి కనకయ్య పాల్గొన్నారు.

## సిరిసిల్ల దళితుల

# సమస్యలకు కృషి చేస్తా

ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యకు చర్యలు

ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల దళితుల సమస్యలకు కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మీయ స మ్మేళనానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలోనే ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసిం దన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్రం నుండి రావలసిన యూరియా పై పార్లమెంటు ముందు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు నిరసన తెలిపితే టిఆర్ఎస్ ఎంపీలు ఎక్కడ పోయారని ప్రశ్నించారు. ఇతర దేశాల నుండి ముడి సరుకులు తెప్పించుకొని యూరియని తయారుచేసి రాష్ట్రాలకి పంపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది అన్నారు .యూరియా పై కేటీఆర్ కి కనీసం అవగాహన లేదన్నారు. అబద్దాన్ని కూడా నిజం చేయగల నేర్పరులు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గత ప్రభుత్వంలో ఆరు కాలాలు కష్టపడ్డ రైతన్నల వద్ద కటింగ్ లేకుండా ఎన్నడైనా వడ్లు కొనుగోలు చేశారా అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీవి ఆరెపల్లి మోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, స్వరూప, కత్తెర దేవదాస్, రాగుల రాములు, సెస్ డైరెక్టర్ సుధాకర్ నాయకులు తదితరులు



# కుట్ర పూరితంగానే లాభాలు ప్రకటించని సింగరేణి యాజమాన్యం

**ఈ నెల 19న జిఎం కార్యాలయాల ముందు ధర్నా**

**ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

202425 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను యాజమాన్యం కుట్ర పూరితంగా ప్రకటించడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ఆగస్టు 24న బోర్డు సమావేశం జరిపిందని, అందులో జరిగిన విషయాన్ని సెప్టెంబర్ 12న హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించాలని, 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, అదేవిధంగా గత సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై అమలు కోసం సర్క్యులర్లు జారీ చేయాలని అడిగితే యాజమాన్యం సరైన సమాధానం చెప్పకుండా దాటవేసిందని, అందుకే స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన చేయడం వల్ల సింగరేణిలో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, సమస్యల పరిష్కారం కోసం పోరాటమే ఏకైక మార్గం అని ఏఐటియుసి భావించి ఈ



నెల 19న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, సయ్యద్ సోహేల్, గండి ప్రసాద్, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, గోసిక మోహన్, కే.కనకరాజ్, ఎంఎ.గౌస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, జాన్ కెనడి, రియాజుద్దిన్, మానాల శ్రీనివాస్, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బి.సమ్మయ్య, పొన్నం రంజిత్, ఉప్పులేటి తిరుపతి, దొడ్డిపల్లి రవి, తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

**-రూ.1.93లక్షల విలువజేసే బంగారు, వెండి స్వాధీనం**

**-అరెస్ట్ వివరాలను తెలిపిన పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు చేసినట్లు పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి అరెస్ట్ వివరాలను తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గత కొద్ది రోజులుగా దొంగతనాలకు పాల్పడుతున్న కవ్వంపల్లి అరుణ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మూడు కేసులలో అతని వద్ద నుంచి రూ.1.93లక్షల విలువజేసే 23.6 గ్రాముల బంగారం, 45 తులాల వెండిని, రూ.500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 10, 11న విఠల్‌నగర్‌లో రాత్రి పూట ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనాలకు పాల్పడ్డాడని బాధితుల ఫిర్యాదు చేశారు. దీంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి 5వ ఇంక్లయిన్ వద్ద అతన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అరుణ్‌కుమార్ డిగ్రీ స్టూడెంట్ అని, చెడు అలవాట్లకు బానిసగా మారి జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడని విచారణలో వెల్లడయ్యిందని పేర్కొన్నారు. దీంతో అతన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిసిపి తెలిపారు. ద న రా క ు ఊర్లకు వెళ్లే వారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఊర్లకు వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను ఇండ్లలో వదిలి వెళ్లకూడదని, బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఊర్లకు వెళ్లినప్పుడు చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి ఇంటిని గమనిస్తూ ఉండాలని తెలపాలని, అదే విధంగా పోలీసు వారికి సమాచారం అందించినట్లయితే పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దొంగతనం కేసులో నిందితుని పట్టుకోవడం కోసం కృషి చేసిన ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుళ్లు మధుకర్, మధుసూదన్, రమేష్‌లకు క్యాష్ రివార్డ్ అందజేసి డిసిపి అభినందించారు

# నేరాలు-దారుణాలు

## వివాహిత హత్య కేసులో నిందితుని అరెస్ట్

**-అరెస్ట్ వివరాలను పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

ఈ నెల 14న రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధి వకీలుపల్లి ప్లాట్స్‌లో జరిగిన మేడి రమాదేవి అలియాస్ పూసల ప్రశాంతి హత్య కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్‌తో కలిసి అరెస్ట్ వివరాలను తెలిపారు. ఈ కేసులో ఆమె భర్త పూసల కృపాకర్ అలియాస్ ప్రభాకర్‌ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.. అతని వద్ద నుంచి హీరో హోండా గ్లామర్ బైక్, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ప్రశాంతి కృపాకర్ 13 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని తెలిపారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు. ఏడాదిగా వీరి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయని తెలిపారు. అప్పటి నుంచి భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారని, ప్రశాంతి ఆదివారం కృపాకర్ ఇంటికి చేరుకుందని, ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు వారి దాంపత్య వివాదాల కారణంగా కృపాకర్ మృతురాలిని చంపాలని నిర్ణయించుకొని ఇంట్లోని కత్తిని తీసుకొని ఆమె తల, మెడ, తుంటి, కడుపుపై విచక్షణారహితంగా పొడిచాడని, దీంతో మృతురాలి తల, మెడ, కడుపుపై తీవ్ర రక్త స్రావం జరిగి అక్కడికక్కడే మరణించిందని తెలిపారు. మేడి కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 14న కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు. ఓసిపి 2 లద్నాపూర్ కమాన్ ఏరియా వద్ద నిందితున్ని పట్టుకొని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్య కేసులో అత్తమామలను త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగిరి ఎస్ఐలు శ్రీనివాస్, దివ్య ఉన్నారు.

# ఎన్టీపీసీ పీటీఎస్‌లో యువతి మృతి

**గోదావరిఖని, ప్రభాత వార్త:**

యువతి నిద్రలోనే మృతి చెందిన ఘటన ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని డి టైపు క్వార్టర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తున్న పాగిడి జయరాజు కుమార్తె అనూష(29) గత కొద్ది నెలలుగా మానసికంగా అనారోగ్యంతో ఉంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కుమార్తె అనూష నిద్ర లేవకపోవడంతో ఆమెను నిద్రనుండి లేపే ప్రయత్నం చేయగా కదలికలు లేకపోవడంతో ఎన్టీపీసీ పీటీఎస్‌లోని ధన్వంతరి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి జయరాజు ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటి ముందు ధర్నా చేయడం సరైంది కాదు

**ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నాయకులు**

**మాజీ ఎంపిపి అత్తె చంద్రమోళి**

**ముత్తారం, ప్రభాతవార్త:**



మంథనిలోని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేయడం సరైంది కాదని ముత్తారం మాజీ ఎంపిపి కన్వీనర్ అత్తె చంద్రమోళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటి ఎదుట మంగళవారం కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనను తీవ్రంగా ఖండిరచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి, అటు రైతులను, ఇటు ప్రజలను అరిగోస పెడుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఆరు గ్యారెంటీలు పత్తా లేవని, వీటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి కార్యక్రమాలకు తెర లేపుతున్నారని ఎద్దేవ చేశారు. రాజకీయంలో విమర్శలు సహజమని, విమర్శలకు ప్రతివిమర్శలుండాలే తప్పా ఇండ్ల ఎదుట పోలీసు బలగాలతో వచ్చి ధర్నాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. విమర్శలు చేస్తే నిరసనలు చేయడం మాని అభివృద్ధి, ప్రజల సంక్షేమం, హామీలపై అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# నేడు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుందాం

**- బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు**

**వేములవాడ, ప్రభాతవార్త.**

నేడు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుందామని, నిజాం, రజాకార్లను ఎదురించిన యోధులను స్మరించుకుందామని బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పిలుపునిచ్చారు. వేములవాడలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రమే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయని, సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా వేడుకలను అధికారికంగా నిర్వహించారని తెలిపారు. పక్కదారి పట్టించే మారుపేర్లతో కాకుండా సెప్టెంబర్ 17 వేడుకలను తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, నాయకులు అల్లాడి రమేష్, కుమ్మరి శంకర్, మార్త సత్తయ్య, అన్నపూర్ణ, సురేందర్ రావు, రాపల్లి శ్రీధర్ తదితరులున్నారు.



# లాజిస్టిక్స్ వస్తువుల వేలం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల ఆర్టీసీకార్గో కేంద్రంలో కొద్దిరోజులుగా వినియోగదారులు తీసుకువెళ్లని పెండింగ్ పార్సిళ్లను ఈనెల 17న వేలం వేయనున్నట్లు డి ఎం కల్పన మంగళవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 11గంటలకు వేలంలో పాల్గొనాలని సూచించారు.

# బార్ లకు భారీ జరిమానా

**తిరుమల, రామాంజనేయ, నాగులమ్మ బార్ లు తనిఖీ**

**చాలా రోజుల తర్వాత మున్సిపల్ అధికారుల ఆపరేషన్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించడం , చెత్త బహిరంగ ప్రదేశాలలో వేయడం తదితర అపరాదాలకు స్థానిక బార్ అండ్ రెస్టారెంట్ లకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది . అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు మున్సిపల్ ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళ వారం సాయంత్రం పలు బార్ అండ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషే ధిత ప్లాస్టిక్ గ్లాసులను ఉపయోగిస్తున్న తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ , రామాంజనేయ బార్ అండ్ రెస్టారెంట్లు కు రూ 5000/ చెత్త బహిరంగ ప్రదేశాలలో పడ వేసిన నాగులమ్మ బార్ అండ్ రెస్టారెంట్ కు రూ . 2000/ జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు సంపత్, నాగ భూషణం ఆధ్వర్యంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ,జవాన్లు అశోక్ సంపత్ , సోమేశ్ , దయానంద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలెన్నో..?

**లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వైనం**
**ప్రభుత్వాధికారుల నిరక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లలో అవకతకలు..**
**నిరాశ్రయులకు పక్కా ఇల్లు కలగానే మిగలనుందా?**

**భీమారం, ప్రభాతవార్త** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్ల పేరా ఇండ్లు మంజూరు చేసి ఆసరాగా నిలుస్తుంటే... అట్టి పథకాన్ని కొందరు వ్యక్తులు దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడు తున్నారు. ఇల్లు మంజూరై ఇల్లు కటుకుంటున్న వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారుల నిరక్ష్యంతో ఈ తంతు భరించ కొనసాగుతుందన్నా విమర్శలు లేకపోలేదు. భీమారం మండలం లింగంపేట గ్రామాన్ని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరికై పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం, అర్హులైన పేదలకు సొంత ఇల్లు కట్టించుకునే అవకాశం కల్పించడంలో ఈ పథకం ద్వారా సుమారు 100 మందిని ఎంపిక చేయగా




వారిలో 70 మందికి ఇండ్లు మంజూరు చేశారు. గ్రామంలో లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని, అర్హత లేని వారికి, రాజకీయ పలుకుబడి ఉన్న వారికి ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు అధికార పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు వారి వారికి నచ్చిన వారిని లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇష్టానుసారంగా నచ్చినవారికి ఇండ్లు కేటాయించడంతో, అసలైన లబ్ధిదారులకు నిరాశే ఎదురవు తోంది. ఈ తంతు ఇలా కొనసాగు తుండగా, మరో అక్రమానికి తెరలేపారు. లింగంపేట లో కొందరికి ఇల్లు మంజూరు కాగా, వారు కట్టుకోక వేరే వారు కట్టుకొనే ఇంటిదగ్గర ఫోటోలు దిగి ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను ఇద్దరు కలిసి పంచుకొనే విధంగా లోపాకారి ఒప్పందం జరిగిందని అనుమానాలు వినిపిస్తున్నాయి. అధికారుల నిరక్ష్యంలలబ్ధిదారుల ఎంపికలో లోపాలు, బిల్లుల చెల్లింపులో లోపకారి ఒప్పందాల వలన ఈ పథకం అమలులో ప్రధాన లోపాలుగా కనిపిస్తున్నాయి. కొందరు భవన నిర్మాణ పనులు మొదలు పెట్టకున్న వారికి బిల్లులు రావడంతో ప్రభుత్వ అధికారులపై నమ్మకం లేకుండా పోతుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడంతో నిర్మాణాల నాణ్యత కూడా ప్రశ్నార్థ కంగా మారుతోందని, కొన్ని చోట్ల నాసిరకం నిర్మాణ వస్తువులను వినియోగిస్తు న్నారని విమర్శలు వెల్లువెచ్చు తున్నాయి. ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే పథకం నిర్వీర్యంఈ అవకతవకలు, నిరక్ష్యంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించకపోతే ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్వీర్యం కావడంతో పాటు లక్ష్యాన్ని చేరుకోలేక పోతాయి. పారదర్శక మైన ఎంపిక ప్రక్రియ, ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ, అధికారుల జవాబుదారీతనం పెంచడం ద్వారా మాత్రమే ఈ పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపగలదని, ఈ పథకం కూడా గతంలో ఉన్న పథకాల మాదిరిగానే అవినీతికి, నిరక్ష్యానికి బలై, పేదలకు నిరాశను మిగులుస్తుంది. ప్రభుత్వం ఈ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కమలాపూర్ లో తెలంగాణ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు

<u>*కమలాపూర్, ప్రభాత వార్త:*</u>
కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జెండా ఎగురవేసి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహిస్తూ ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజంగా ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని, ఈ పోరాటంలో దాదాపు 4500 మంది తెలంగాణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం రాజుల దొరల నిరంకుశ పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్యం లేని, జీవించే హక్కును కాలరాస్తున్న పరిస్థితుల్లో గ్రామాల్లో వెట్టిచాకిరి, బానిసత్వం, భూస్వాములు, రజాకార్లు, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు ఎదురు తిరగడం జరిగిందని అన్నారు. పీడిత ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మొహియుద్దీన్ మహమ్మద్ వంటి వారు ఆనాటి పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. ఆనాడు కమ్యూనిస్టులు




3000 గ్రామాలను విముక్తి చేసి పేద ప్రజలందరికి అండదండగా నిలిచారు. దాదాపు పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు అందించారని, రజాకార్లతో పోరాటంలో, సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ, బిఎన్‌రెడ్డి, నల్ల నర్సింహులు వంటి ఎందరో నాయకులు తమ ప్రాణాలను తునప్రాయంగా ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాకీర్త ఓదెలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కు రాజు గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోలే మహేందర్, కోలుకూరి బాలరాజు, ఇసంపల్లి ఐలయ్య, గూడూరు సుధాకర్, సిపిఐ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కానిపర్తి పల్లె దవాఖానలో సమస్యలు
### -- ప్రజా ఆరోగ్యానికి సవాలు

<u>*కమలాపూర్, ప్రభాత వార్త:*</u>
కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రస్తుతం తీవ్రమైన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పల్లె దవాఖానను దట్టమైన వ్యవసాయ భూముల మధ్యలో దాదాపు 16 లక్షల భారీ వ్యయంతో నిర్మించడం జరిగింది. ఆర్అండ్‌బి, రోడ్డుకు దాదాపు 5 అడుగుల లోతులో పంట పొలాల మధ్యలో ఈ దవాఖాన నిర్మాణం జరగడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తాయి. గత మూడు సంవత్సరాలుగా ఇట్టి సమస్య గురించి అధికారులను, ప్రజా ప్రతినిధులను అడుగుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. ఈ దవాఖానకు కాలి నడకన చేరుకోవడానికి సరైన దారి లేకపోవడం, చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల ఈ ప్రాంతం చీకటిలో మునిగిపోతుంది. అంతే కాకుండా వర్షాకాలంలో వర్షపు నీరు, గడ్డి పేరుకు పోవడం వల్ల పాములు, తేళ్లు, కప్పలు, దోమలు వంటి ప్రమాదకరమైన జీవులు సంచరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో రోగులు, వృద్ధులు, పిల్లలు, స్థానిక ప్రజలు ఈ పరిస్థితి గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అందువల్ల అధికారులు వెంటనే స్పందించి ఈ పల్లె దవాఖాన పునరుద్ధరణ పనులను చేపట్టాలని, ప్రజారోగ్యానికి సంబంధించిన ఈ దవాఖానలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు.


## మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు గుర్తింపు కార్డులను అందించాలి

**జేఏసీ ఉభయ రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు సాగేసు మోహన్**



**చొప్పదండి ప్రభాతవార్త,** మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు గుర్తింపు కార్డులను అంద జేయాలని మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ ఆత్మగౌరవ గుర్తింపు సాధన సమితి జేఏసీ ఉభయ రాష్ట్రాల వ్యవ స్థాపకులు సాగే సుమోహన్ ప్రభుత్వాన్ని కోరారు ఆఫ్ లైన్ ద్వారా మ్యారేజ్ బ్యూరో నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు పోలీస్ శాఖ ద్వారా గాని రెవెన్యూ శాఖ ద్వారా గాని తమ రిజిస్టర్డ్ మ్యారేజ్ బ్యూరోలకు గుర్తింపు కార్డులను అందజేసేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఆన్లైన్ మాట్రిమోనీలలో అవకతవకాలు జరుగుతున్నాయని ఆఫ్ లైన్ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు పూర్తిస్థాయిలో పూర్తి వివరాలను సేకరించి వధూవరులకు అందిస్తున్నామని తెలిపారు ఆన్లైన్ మ్యాట్రిమోనీలను నమ్మవద్దని అన్నారు అగ్రిమెంట్లు చేసుకున్న కానీ కొన్ని సందర్భాలలో మ్యారేజ్ బ్యూరో నిర్వాహలపై దాడులు చేస్తున్నారని గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ మంత్రి వనిత విలేకరుల సమావేశంలో కూడా ఆన్లైన్ మోసాలపై మ్యాట్రిమోనీ లపై ఘాటుగా స్పందించారని అన్నారు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వము గుర్తింపు కార్డులను అందజేసి ఆఫ్ లైన్ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు అండగా నిలవాలని కోరారు

# కోరుట్ల వార్త



## త్రిశక్తి ఆలయ దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రం ఆవిష్కరణ..

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి, త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన దుర్గా శరన్నవరాత్రోత్స వ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వద్లకొండ శ్రీనివాస్లు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు ఈ నెల 22న ప్రారంభమై అక్టోబర్ 2న ముగుస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో ప్రతి రోజు జరిగే విశిష్ట కార్యక్రమాలల్లో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని త్రి శక్తి ఆలయ సమితి పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణి పరిశీలన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోనికొండాపూర్, వల్లంపల్లి ప్యాక్స్ గోదాములలో యూరియా పంపిణీ ని జిల్లా వ్యవసాయ అధికారి బి. భాస్కర్ పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులకు ప్రతి ఒక్కరికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ, వల్లంపల్లి ఫ్యాక్స్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన నోడల్ అధికారి

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు కళాశాలకు హాజరు కావాలని, పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అమలు పరిచే ఎఫ్ఆర్ఎస్ ను అందరూ ఫాలో కావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృశ్య ప్రభుత్వం కల్పించే ఈ ఉచిత విద్య, రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్ ,మెడిసిన్ విద్యల్లో సీట్లు సంపాదించే విధంగా కష్టపడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఉపన్యాసకులు అనీష్, రాజు, సాయి కృష్ణ, రాంబాబు,విశ్వ ప్రసాద్, జ్ఞానేశ్వర్, రాజు, నాగేశ్వరిలు పాల్గొన్నారు



# జర్నలిస్టుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్**

**-పెద్దపల్లిలో జర్నలిస్టుల ర్యాలీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఖమ్మంకు చెందిన జర్నలిస్టు సాంబశివ రావుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పెద్దపల్లి అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఆందోళనకు సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టుల మీద ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు పెట్టడాన్ని ఖండిరచారు. జర్నలిస్టుల మీద కేసుకు పెట్టడం అంటే ఆర్టికల్ 19 హరించడమే అవుతుందని అన్నారు. జర్నలిస్టు సాంబ శివ రావు మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్లు అంకరీ ప్రకాష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్ , కాల్వ రమేష్, ఉపాధ్యక్షులు బెజ్జంకి




నరేష్, తిర్రీ తిరుపతి, సహాయ కార్యదర్శి ఆర్కుటి మల్లేష్, కత్తెర్ల తిరుపతి, తిర్రీ శంకర్, మర్రి సతీష్ రెడ్డి, ముద్దసాని సమ్మయ్య, ఎర్రోజు వేణుగోపాల్, కొయ్యడ తిరుపతి, సాభిర్ పాషా, తూర్పటి శ్రీనివాస్, తొట్ల తిరుపతి, నల్లపూ తిరుపతి, మాచర్ల వంశీ, ఇజ్జగిరి వెంకటేష్, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, రామకృష్ణ, జర్నలిస్టుల పాల్గొన్నారు. సిపిఐ జిల్లా నాయకులు తాండ్ర సదానందం, సీపెల్లి రవీందర్, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు యూపీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అతి వేగంతో డివైడర్ ను డీ కొన్న కారు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కార్పొరేషన్ పరిధిలోని ఆలుగనూర్ లోని కాకతీయ బార్ వద్ద మంగళవారం కారు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైద రాబాద్ నుంచి కరీంనగర్‌కు వస్తున్నా కారు అదుపు తప్పి డివైడర్‌ను డీ కొట్టి రోడ్డు పైనుండి దూసుకెళ్లి బారికేడ్లను దికొట్టి ఆగిన కారు. కారు లో ఉన్న వ్యక్తి కి స్వల్ప గాయాలు తప్పిన పెను ప్రమాదం. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్టానికులు తెలిపారు.

## టీఎల్‌యం ఉపయోగించి బోధన చేయాలి

**ఎస్‌సిఈఆర్‌టీ డైరెక్టర్ గాజర్ల రమేష్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



టీ ఎల్ ఎం ఉపయోగించి విద్యార్థులకు బోధన చేయాలని ఎస్ సి ఈ ఆర్ టీ డైరెక్ట్ గాజర్ల రమేష్ అన్నారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన టీ ఎల్ ఎం మేళాను మంగళవారం ఎస్ సి ఈ ఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారు చేసిన టీ ఎల్ ఎం మేళా ఎగ్జిబిట్స్ ప్రదర్శనను తిలకించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తరగతి గది బోధనలో ప్రతి రోజు టీ ఎల్ ఎం ఉపయోగించి బోధన చేయటం వలన విద్యార్థి యొక్క అభ్యసన సులువుగా జరగడమే కాకుండా పాఠ్యంశాల పట్ల లోతైన అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయగలుగుతామని తెలిపారు. టీ ఎల్ ఎం ఎగ్జిబిట్స్ తాయారు చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వివిధ పాఠశాల లకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు

-పోరాటం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం

-ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:

సాయుధ పోరాట చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని, తెలంగాణా సాయుధ పోరాటం గురించి మాట్లాడే హక్కు బిజెపికి లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 11వ గనిలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలతో కలిసి మాట్లాడారు. సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన సంఘర్షణ చిత్రీకరించి, వక్రీకరించి సాయుధ పోరాటాన్ని హైజాక్ చేయడానికి బిజెపి కుట్రపన్నుతుదని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాట



చరిత్రను బిజెపి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ అంతం కోసం జరిగిన సాయుధ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకుని ప్రజా సమస్యలపై సిపిఐ అనేక పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, నగర కార్యదర్శి కనకరాజు తదితరులున్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన కాకతీయ టెక్నో విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని క్రెసెంట్ పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో కాకతీయ టెక్నో స్కూల్ విద్యార్థి సిహెచ్.రితేష్ గోల్డ్ మెడల్ సాధించారు. జోనల్ స్థాయి 200 మీటర్ల రన్నింగ్ పోటీల్లో 8వ విద్యార్థి సిహెచ్.రితేష్ అత్యంత ప్రతిభ చాటి బంగారు పతకం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని కరెస్పాండెంట్ వెలిశోజు శ్రీధర్, ఇన్‌ఛార్జి స్వాతి, ఉపాధ్యాయులు వినోద్, పిఇటి ఖాజిమ్‌లు అభినందించారు.

## ఓజోన్ పొర జీవులను గొడుగులా కాపాడుతుంది

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఓజోన్ పొర జీవులను గొడుగులా కాపాడుతుందని కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెదపల్లిలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంను నిర్వహించారు. విద్యార్థులు ఓజోన్ పొర యొక్క ప్రయోజనాలను, ఓజోన్ పొర క్షీణత, ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలకు సంబంధించిన నమూనాలను, ఛార్ట్స్‌ను తయారు చేసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర సూర్యుని నుండి వచ్చే యూవి కిరణాలను భూమి మీద పడకుండా మనల్ని కాపాడుతుందని తెలిపారు. ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలను, నివారణ మార్పులను విద్యార్థులకు వివరించారు. నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షించకుంటే తీవ్ర పరిణామాలు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం థీమ్ 2025, సైన్స్ నుండి ప్రపంచ చర్య వరకుగా నిర్ణయించబడిందనీ దీనిని విద్యార్థులలోకి తీసుకెళ్లి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూఓజోన్ పొర భూమిని హానికర అల్ట్రా వైలెట్ కిరణాల నుండి రక్షిస్తుందన్నారు.ఓజోన్ పొర కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.శాస్త్రీయ పరిశోధనలు సమాజానికి అందించిన మార్గదర్శకత్వాన్ని ఆచరణలోకి తీసుకురావాలన్నారు.పదార్థాలని నియంత్రించాలని అడవులను నరికివేతను పూర్తిగా నిర్మూలించి విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

## లైంగిక వేధింపులకు గురి చేస్తున్న మైనర్ బాలుడిపై కేసు

చందుర్తి సెప్టెంబర్ 16 ప్రభాత వార్త:

ఓమహిళను లైగింక వేధింపులకుగురి చేస్తున్న మైనర్ బాలునిపై చందుర్తి పోలీసుస్టేషన్ లో మంగళవారం కేసు నమోదైంది. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం .... చందుర్తి మండలం మూడపల్లి అనుబంధ గ్రామమైన గోస్కులపల్లె గ్రామానికి చెందిన 35 ఏళ్ల వివాహిమహిళపై ఇదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడులైంగిక వేధింపులకు గురి చేస్తున్నారు. వివాహిత భర్త ఏడేళ్ల క్రితమే మృతి చెందడంతో ఇంట్లో ఒంటరిగా ఉంటుంది.గత నెల 23న తేదీన రాత్రి 8.30 ప్రాంతంలో వర్షంపడుతున్న సమయంలో ఆమె ఇంటిలోకి వెళ్లి వేధింపులకుగురి చేశారు. ఈ విషయాన్ని తమ బంధువులకుతెలుపడంతో స్థానిక పెద్ద మనుషుల సమక్షంలో తీర్మాణంచేసుకునేందుకు ఇరు వర్గాల వారు ఒప్పందం కుర్చుకున్నారు. మళ్లీ తిరిగి ఈ నెల 13న రాత్రి ఆమే వేధించడంతో సదరు మహిళ ఆగ్రహాన్నివ్యక్తం చేయడంతో వెళ్లి పోయినట్లు తెలిపారు. మైనర్‌బాలుని చేష్టలకు విసిగి పోయిన మహిళ కుటుంబ సభ్యులుబాలునిపై దాడి చేశారు. దీంతో తమ బాలున్ని కొట్టారనిపోలీసులను ఆశ్రయించగా ఈ విషయమంతా బయటకుపొక్కింది. కాగా బాధితురాలి ఫిర్యాదు మేరకు మైనర్‌బాలునిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై రమేష్‌వివరించారు.

# పిల్లల నైపుణ్యం పెంపొందించడానికి కృషి

## సీడీపీవో మణెమ్మ

మెట్ పల్లి,ప్రభాతవార్త:





పిల్లల నైపుణ్యం పెంపొందించడానికి అంగన్వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని,ఇందుకుగాను మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషణ్ భీ,పడాయ్ భీ ను ప్రారంభించిందని మెటుపల్లి సీడీపీవో మణెమ్మ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మెటుపల్లి పట్టణ,మండల,ఇబ్రహీంపట్నం మండల అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా రెండవ రోజు మంగళవారం వివిధ అంశాలపై ఐసిడిఎస్ సిబ్బంది శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈసందర్భంగా సీడీపీవో మణెమ్మ మాట్లాడుతూ..పోషన్ బీ, పడాయి భీ అంటే పోషణతో పాటు విద్య,ఇది మిషన్ సాక్షం అంగన్వాడీ,పోషణ్ 2.0 కింద ప్రారంభ బాల్య సంరక్షణ విద్య కార్యక్రమం అని పేర్కొన్నారు.6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జాతీయ విద్యా విధానం 2020 కింద గుర్తించబడిన కీలకమైన అభివృద్ధి డొమైన్లలో వారి నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించిందని,శారీరక/ మోటార్,అభిజ్ఞా, సామాజికభావోద్వేగనైతిక, సాంస్కృతిక/కళాత్మకం,పోషన్ భీ పధాయ్ భీ కింద కమ్యూనికేషన్ ప్రారంభ భాష,అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం అభివృద్ధి గూర్చి వివరించడం జరిగిందన్నారు.పోషణ్ భీ పధాయ్ భీ అనేది పిల్లలకు సమగ్రమైన,నాణ్యమైన ప్రారంభ ప్రేరణ,పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం, ప్రాథమిక విద్యతో పాటు చిన్ననాటి ఆరోగ్యం,పోషకాహార సేవలతో సంబంధాలను నొక్కి చెప్పడంపై దృష్టి పెడుతుందన్నారు.డే 1శిక్షణ లో నవచేతన(0 3 సం పిల్లల) ప్లే బేస్డ్ లెర్నింగ్,ప్రారంభ బాల్య ప్రేరణ కోసం గృహసందర్శనలు,సంరక్షకులకు శిక్షణ,నవచేతనలో140 యాక్టివిటీస్ గురించి సంరక్షణ యొక్క ప్రధాన భాగాల గురించి ఆధార్ షీలా(3 6 సం పిల్లలు) పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి సమూహ కార్యకలాపాలు, బాల్యవిద్య యొక్క ప్రాముఖ్యతపై సమూహ చర్చ జరిగిందని తెలిపారు.అలాగే అభివృద్ధి రంగాల పరిచయం,1000డేస్ ప్రాముఖ్యత పై సమూహ చర్చ,తల్లి పాల ప్రాముఖ్యత,నవజాత శిశువు సంరక్షణ,0 5 సం పిల్లల బరువులు అనే అంశాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో మెటుపల్లి, ఇబ్రహీంపట్నం మండలాల అంగన్వాడి టీచర్లు,సూపర్ వైజర్ లు షమ్మీ సుల్తానా,ప్రతిభ,సిబ్బంది ప్రశాంత్,మానస తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసి మిత్ర ఆధ్వర్యంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ దినోత్సవం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమ జీవో205 జారీ చేసి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా..అబుదాబీలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ దినోత్సవం, ప్రవాసీ ప్రజావాణి ప్రథమ వార్షికోత్సవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో లతో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈసందర్భంగా రాజగౌడ్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ..సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 16 వరకు మైగ్రంట్స్ మంత్ గా కూడ వివిధ గల్ఫ్ దేశాల్లో,తెలంగాణ లో గల్ఫ్ కుటుంబాలు జరుపుకుంటారని తెలిపారు.గల్ఫ్ కార్మికులు లక్షల మంది పనిచేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన న్నుడి గల్ఫ్ దేశాలలో చనిపోయిన కార్మికుల శవపేటికలు వేల సంఖ్యలో హైద్రాబాద్ కు రావడం జరిగిందనీ,వారి కుటుంబాలను అన్ని విదాల ప్రభుత్వం ఆదుకోవాడం కోసం ర్నెడు విడతల రూ.3.3,రూ.5.15 కోట్లు ఎక్స్ గ్రేషియ విడుదల చేయగా..ముఖ్యమంత్రి సూచన మేరకు గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని గుర్తుచేశారు.అలాగే హైదరాబాద్ లో సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమం ద్వారా గల్ఫ్ కార్మికులకు కష్టమొస్తే ప్రతి మంగళవారం,శుక్రవారం హైదరాబాద్ లో చెప్పుకోవచ్చుని,ప్రవాసుల కోసం హైదరాబాద్ బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో సీఎం ప్రవాసి ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ 2024 సెప్టెంబర్ 27న ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు.దీంతో గల్ఫ్ దేశాలలో ఉన్న తెలంగాణ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని,తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాప్రభుత్వం కు గల్ఫ్ దేశాల్లో ఉన్న కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వి.రామ్,కె నరేష్,పి. గోవ్నిదు,యం.రమేష్,పి. రవీందర్,యస్.నవీన్,గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

# గుల్లపేట గ్రామ శివారులో జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

### 24 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్లపేట గ్రామ శివారులో జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసు కు సంబంధించి నిందితులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ఆరు టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను పట్టుకొని మంగళవారం రిమాండ్ కు తరలించారువివరాలు ఇలా ఉన్నాయి 2025 సెప్టెంబర్ 14 రాత్రి ఆటో డ్రైవర్ ఎండీ. నయీముద్దీన్ 50 తన ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్తున్న సమయంలో బీహార్ రాష్ట్రం సంస్తిపూర్ జిల్లాకు చెందిన దర్శన్ సాహ్ని 31 సునీల్ సాహ్ని 41 ఆటోలో ప్రయాణించగా కిరాయి చెల్లింపు విషయమై డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగిన నిందితులు డబ్బు ఇవ్వకుండా గొడవ చేసి మృతుడి మెడను గుడ్డతో నులిమి అనంతరం బండరాయితో దాడి చేసి క్రూరంగా హత్య చేశారు హత్య అనంతరం మృతుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు ఈ ఘటనపై కేసు సి ఆర్ కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు వారి వద్ద నుంచి హత్య సమయంలో ఉపయోగించిన రక్తపు మరకలున్న దుస్తులు దొంగిలించిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు హత్య కేసును 24 గంటల్లో చేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రూరల్ ఎస్సై సధాకర్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ అభినందించారు

# మెట్‌పల్లి వార్త



## డీజిల్ బంకును పునః ప్రారంభించాలని వినతి

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో వేములకుర్తి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన డీజిల్ బంక్ గత కొన్ని సంవత్సరాలుగా మూసి వేయడం జరిగిందని, దీంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు డీజిల్ కోసం మెట్పల్లి పట్టణానికి లేదా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి వెళ్లే పరిస్థితి నెలకొందని దీనిని వెంటనే పుణః ప్రారంభించాలని నాయకులు సున్నం సత్యం అన్నారు.ఈసందర్భంగా డిజిల్ బంకు మూసి వేయడం వల్ల సమయము రవాణా భారం రైతులపై పడుతుందని, వాటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని మూతపడిన డీజిల్ బంకును పునర్ ప్రారంభించాలని కోరుతూ వేముల కుర్తి మాజీ సర్పంచ్ భర్త సున్నం సత్యం యామాపూర్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ శ్రీనివాస్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.మూసి వేయబడిన డిజిల్ బంకును తెరిపించి,ప్రజల ఇబ్బం దులు తీర్చాలని ఆయనను కోరారు.

## శ్రమదానంతో రహదారిని చదును చేసిన కాలనివాసులు

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :



ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని నిరీక్షి ంచకుండా తాము వెళ్లే దారిని బాగు చేసుకోవాలనే సంకల్పంతో కాలనీవాసులు శ్రమించి,రహదారిని శ్రమధానంతో మంగళవారం చదును చేశారు.కాలనీ వాసులు చేసిన శ్రమదానానికి పలువురు అభినందించారు.మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీకి వెళ్లే దారి అధ్వాన్నంగా తయారై, గుంతల మయమై ఉండడంతో ఆ దారి నుంచి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వచ్చిందని కాలనీవాసులు పేర్కొన్నారు.దీంతో కాలనీవాసులు గుంతలమయంతో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను చదును చేసి వారి ఐక్యతను చాటుకున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి సారించి ఈ రోడ్డుపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.

## జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్న మెట్‌పల్లి పురోహితులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెట్‌పల్లి గురుదత్త బ్రాహ్మణ సేవా యువజన సంఘం అధ్యక్షులు డీఎస్ కె ప్రసాద్ శర్మ(బండ లింగాపూర్),కోశాధికారి మునుగోటి రవి కుమార్ శర్మ(ఆత్మకూర్)లు మంగళవారం రాజమహేంద్రవరం లో జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్నారు.విశ్వ జ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన జ్యోతిష్య వాస్తు విభాగాలలో సేవలందించిన వారిని పరిశీలించి,అందజేసిన సత్కారాలలో మెటుపల్లి కి చెందిన డిఎస్కె ప్రసాద్ శర్మ, మునుగోటి రవికుమార్ శర్మ లను జ్యోతిషరత్న బిరుదుతో సత్కరించారు.వీరికి అవార్డు రావడంతో మెటుపల్లి ప్రాంత పురోహితులు హర్షం వ్యక్తం చేశారు.



## రాగి జావ పంపిణీ ని ప్రారంభించిన డి ఈ ఓ వినోద్ కుమార్

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:*

కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నెహ్రూ నగర్ లో రాగిజావ పునః పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా విద్యాధికారి ఎస్ వినోద్ కుమార్ ప్రారంభించారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు రాగి పిండి మరియు బెల్లం కలిపిన పోషకాలతో కూడిన పానీయాన్ని మంగళవారం నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా విద్యాధికారి ఎస్ వినోద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సూక్ష్మ పోషకాలతో కూడిన ఈ రాగిజావను విద్యార్థులందరూ తప్పకుండా సేవించాలని సూచించారు. రాగి జావాలో ఐరన్, కాల్షియం ఇతర పోషకాలు ఎన్నో ఉన్నాయని ఇది విద్యార్థులను ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతుందని అలాగే గ్రహణ శక్తిని , సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ చక్కటి క్రమశిక్షణతో కష్టపడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని ఉద్బోధించారు. పాఠశాలల్లో



ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఉచిత నోట్ పుస్తకాలు , పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలను చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యరేఖ మాట్లాడుతూ తల్లిదండ్రుల సంపూర్ణ సహకారంతో 342 మంది విద్యార్థులతో నెహ్రు నగర్ పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు పోయిన సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. అలాగే ఎన్నో పోటీ పరీక్షల్లో కూడా జిల్లా స్థాయిలో , రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దూస రఘుపతి , పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగుల రుక్మిణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## విధుల పట్ల నిరక్ష్యం వహించరాదు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త:*



వైద్య సేవలు అందించడంలో నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల తీరుపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు, అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి, ఎల్ఈడీ ప్యానెల్స్ వివరాలను ఆరా తీశారు. తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ2005 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ ప్రజా సమాచార అధికారి ఆర్టిఐ పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**




*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం పై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమిషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా డిస్పోస్ చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిరక్ష ్యం తొలగించాలనే ఉద్దేశంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మొదలగు జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 2005 లో వచ్చిన సమాచార హక్కు చట్టం కారణంగా ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబుదారితనం పెరిగిందని అన్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ప్రతి కార్యాలయం కు వచ్చే ఆర్టిఐ దరఖాస్తుకు సకాలంలో సమాధానం అందించేలా అధికారులకు ఆదేశాలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త:*



వెంకట్రావుపల్లె, గొల్లపల్లె గ్రామాలలో అనారోగ్య సమస ్యలతో మృతి చెందిన కుటు ంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వ పరామ ర్శించారు. ఈ కార్య్ర కమంలో జిల్లా మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చెరుకుపెల్లి రాజిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక హెల్త్ క్యాంపులు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల చే ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్ రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని అన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన



వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనెమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, టెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేయాలని రక్తదానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, డి ఆర్ డి ఓ శేషాద్రి మెడికల్ సూపర్డెంట్లు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మరాజం , డిపిఒ షరీఫ్ ఉద్దీన్ మున్సిపల్ కమిషనర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు



*ఇల్లంతకుంటప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి మరియు పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్ మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రైతులకు విత్తనోత్పత్తిలో మెళకువలను వివరించారు. అంతే కాకుండా గాలిపల్లి రైతు వేదికలో మొక్క జొన్న సాగు యజమాన్య పద్ధతులపై రైతులకు శాస్త్ర వేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు మదన్ మెహన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు అర్చన, లలిత, రైతులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు పరవళ్ళు

**రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు మూడు రోజులుగా పరవళ్ళు తొక్కుతుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కూడెల్లి, పల్వంచ వాగుల ద్వారా భారీగా వస్తున్న వరద నీటితో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నుండి ఉప్పొంగి ప్రవహిస్తుంది. దుబ్బాక కామారెడ్డి ప్రధాన రహదారి పైనుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పొంగిపొర్లుతున్న ఎగువ మానేరు వరద ఉధృతికి లింగన్నపేట వాగు పొంగి ప్రవహిస్తుంది. వరద దాటికి లింగన్నపేట వాగు పై వేసిన తాత్కాలిక రోడ్డు కొట్టుకపోయింది. మానేరు వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడం సిద్దిపేట నుండి గంభీరావుపేట మీదుగా కామారెడ్డి వెళ్లాల్సిన బస్సులు ఇతరత వాహనాలు కోరుట్లపేట మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మారుతి రెడ్డి సూచించారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు వాగులు దాటి వెళ్లకూడదని కోరారు.

# ర్యాగింగ్ చేయడం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది

**ర్యాగింగ్ పాల్పడితే 100 నెంబరుకు ఫిర్యాదు చేయాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని దీనివల్ల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై మంగళవారం ఐఎంఎ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూ డదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు.ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని, అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి




బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకుల కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు గారు విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్, అధ్యాపకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

**విజేతలకు బహుమతుల ప్రదానం**

**మండల ఎస్‌జిఎఫ్ క్రీడల ముగింపు కార్యక్రమంలో**

**ఎంపిడిఓ స్వరూప**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడలలో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. మంగళవారం రోజున ఎంఈఓ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి స్వరూప ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కొడిమ్యాల క్రీడలకు పుట్టినిల్లని జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని పిలుపునిచ్చారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు.కబడ్డీలో విజేతగా అండర్14 బాలికల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ కొడిమ్యాల మొదటి స్థానంలో, ఇండో హైస్కూల్ కొడిమ్యాల 2వ స్థానంలో, అండర్14 బాలుర విభాగంలో జెడ్పీహెచ్ఎస్ తిప్పాయపల్లి మొదటి స్థానం, వాసవి హైస్కూల్ నాచుపల్లి 2వ స్థానంలో నిలిచారు. అండర్17 బాలికల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ కొడిమ్యాల మొదటి స్థానం, కేజీబీవీ కొడిమ్యాల 2వ స్థానంలో అదేవిధంగా అండర్17 బాలుర విభాగంలో టీజీఎంఎస్ కొడిమ్యాల మొదటి స్థానం, జెడ్పీహెచ్ఎస్ నమిలికొండ 2వ బహుమతి సాధించారు. ఖోఖో క్రీడలో అండర్ 14 బాలికల విభాగంలో వాసవి హైస్కూల్ నాచుపల్లి మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ నమిలికొండ 2వ బహుమతి, అండర్14 బాలుర విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల 2వ బహుమతి సాధించారు. అండర్17 బాలికల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి మొదటి బహుమతి, టీజీఎంఎస్ కొడిమ్యాల 2వ బహుమతి సాధించారు. అండర్17 బాలుర






విభాగంలో టీజీఎంఎస్ కొడిమ్యాల మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి 2వ బహుమతి సాధించారు. వాలీబాల్ లో అండర్14 బాలికల విభాగంలో వాసవి హైస్కూల్ నాచుపల్లి మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ నమిలికొండ 2వ బహుమతి, అండర్14 బాలుర విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల 2వ బహుమతి సాధించారు. అండర్17 బాలికల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి మొదటి బహుమతి, టీజీఎంఎస్ కొడిమ్యాల 2వ బహుమతి, అండర్17 బాలుర విభాగంలో టీజీఎంఎస్ కొడిమ్యాల మొదటి బహుమతి, జెడ్పీహెచ్ఎస్ నాచుపల్లి 2వ బహుమతి సాధించారు. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజా మల్లయ్య, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర, ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మీరామ్ నాయక్, బీరయ్య, శివకృష్ణ, అనుప్ రెడ్డి, గంగజల, అఖిల, మేఘన, నాగరాజు, హబీబ్ అహ్మద్, ప్రదీప్, సీనియర్ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్, ఎం.రాజు, ఉపాధ్యాయులు వంగపల్లి సంపత్ కుమార్, హామీదుల్లా ఖాన్, సురేష్, దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరిండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.




# జగిత్యాల వార్త



## అభివృద్ధి పనుల విషయమై కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలో చేపడు తున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాదను మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కలిసి చర్చిం చారు. జగిత్యాల పట్టణ మున్సిపాలిటీలో చేపట్టవలసిన అబి .వృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 50 కోట్లతో పాటు జగి త్యాల పట్టణ ప్రాంత విస్తీర్ణానికి 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ప్రత్యేకంగా మంజూరి చేయబడిన నిధులను జగిత్యాల పట్టణానికి చెందిన ప్రస్తుత ఎన్ హెచ్ బీట్ బజార్ రహదారి నుండి గాంధీనగర్ కు ప్రత్యామ్నాయ రహదారిగా ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి టెంపుల్ రోడ్డును కలుపుతూ 1 కిలోమీటర్ పైగా జగిత్యాల మాస్టర్ ప్లాన్ లో ప్రస్తుతం 60ఖి తో ఆమోదం పొందినటువంటి రోడ్డును నాణ్యతతో ఆర్ , బి ప్రమాణాలతో చింతకుంట ఎగువ ప్రాంతం నుండి సి సి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించినచో పట్టణ విస్తరణకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ రోడ్డు నిర్మాణానికి కొంతబాగం టియుఎఫ్ ఐడిసి నిధులతో చేపట్టాలని అనుకున్నప్పటికీ మాస్టర్ ప్లాన్‌లో ఆమోదించిన రోడ్ అలైన్మెంట్ గుర్తింపబడేవిధంగా ఏవిధమైన మార్కౌట్ ఇవ్వలేకపోవడంతో ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్ అలైన్మెంట్ ను అతిక్రమిస్తు భవన నిర్మాణాలు చేపట్టడంతో భవిష్యత్లో రోడ్డునిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఈ ప్రతిపాదన రోడ్డునిర్మాణానికి సంబంధించి కూడా ఏవిధమైన ఫార్మేషన్ లేకపోవుటతో ముందుగా ఒకవైపు రోడ్డు ఫార్మేషన్ చేయటం రోడ్డు నిర్మాణ ప్రాంతం నుండి ధర్మసముద్రం ఫిల్టర్ బెడ్ వృథా నీరు ప్రవహించడంతో ప్రాంతమంతా జలమయమై ప్రవహిస్తున్నందున తో, ఆ ప్రాంతమంత జలమయమవుతున్న దృష్ట్యా ఇట్టి ఎల్ ఎల్ గార్డెన్ రోడ్ నుండి రాజేశ్వర స్వామి టెంపుల్ రోడ్ లింక్ ప్రాధాన్యత ఇస్తూ జగిత్యాల పట్టణానికి మంజూరి చేయబడిన స్పెషల్ గ్రాంట్ నుండి రోడ్డు నిర్మాణంతోడు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణం చేయబడేవిధంగా అంచనాలు రూపొందించి ప్రాధాన్యతతో మంజూరి ఇప్పించగలరని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కలెక్టర్ ని కోరారు.

## సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉద్యాన వన అధికారి కందుకూరి స్వాతి**

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గం ఉద్యానవన అధికారి స్వాతి పలు గ్రామాల తోటలను గ్రామాలలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతుల తోటలు పరిశీలించి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందగలరని ఆయిల్ పామ్ తోటలలో నాలుగు సంవత్సరాలు తర్వాత ఆయిల్ పామ్ దిగుబడి ప్రారంభం అవుతుందన్నారు.ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటగా పాక్షిక నీడ అవసరమాయ్యే, కోకో, వక్క,అరటి, బంతి తోటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పటం తెలిపారు. అర్హులైన రైతులకు ఉద్యాన వన శాఖ ద్వారా సబ్సిడీ కలదని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యన వన అధికారిని స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలోని పువ్వుల తోటలను రైతులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ ఎక్స టెంక్షన్ ఆఫీసర్ వంశీ కృష్ణ, సేంద్రీయ వ్యవసాయ ఉత్తమ రైతు మిట్టపెల్లి రామన్న, గణపతి పలు రైతులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన కాకతీయ విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరొసారి క్రీడారంగంలో పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారనీ పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ అన్నారు.14 సెప్టెంబర్ న రేకుర్తి ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో పాల్గొని మొత్తంగా 23 పథకాలు సాధించడం విశేషమన్నారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది పోటీదారులు పాల్గొన్న సందర్భంలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు అత్యుత్తమ క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, కృషి కనబరిచి విశేష విజయాన్ని సాధించారన్నారు. వారి ఈ ప్రదర్శనను గుర్తించి కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విద్యార్థులను స్వయంగా అభినందించినట్లు తెలిపారు..భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేలా క్రీడారంగంలో పూర్తిస్థాయి సహకారం అందిస్తామని తెలిపారు.పథకాలు



సాధించిన విద్యార్థులు అందరిని పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమములో అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గున్నాల అర్చన,వైస్ ప్రిన్సిపల్ పెద్ది సందీప్,కరాటే ఇన్ స్ట్రక్టర్లు ప్రసన్న కృష్ణ,దేవేందర్ లు, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# యశోదలో అధునాతన శస్త్రచికిత్స విజయవంతం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ లో కరీంనగర్ కు చెందిన 64 ఏళ్లేషేంట్ నాగయ్య నేరెల్లాకు ఆర్చ్ డీబ్రాంచింగ్,ఆర్చ్ వెసెల్ రీప్లేస్మెంట్ (ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ విధానం)తో అత్యంత సంక్లిష్టమైన టోటల్ అయోర్టిక్ ఆర్చ్ రీపెయిర్ను విజయవంతంగా నిర్వహించామని యశోద హాస్పిటల్ వైద్యులు తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని యశోద ఆసుపత్రిలో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు.నాగయ్యకు నిరంతరంగా దగ్గు రావడం, గొంతు బొంగురు పోవడం,ఛాతీ నొప్పి లక్షణాలు కూడా ఉన్నాయి. వైద్య పరీక్షలలో అయోర్టిక్ ఆర్చ్ దగ్గర పెద్ద సాక్యులర్ అనూరిజం ఉందని తేలింది.ఇది అత్యవసర శస్త్రచికిత్స అవసరమయ్యే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి.సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి అర,అసోసియేట్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జరీ డాక్టర్ శివ శంకరరెడ్డి తలపరెడ్డి నేతృత్వంలోని సర్జికల్ బృందం 7జూన్ 2025న జనరల్ అనస్థీషియా కింద క్లిష్టమైన అయోర్టిక్ ఆర్చ్ రీపెయిర్ విజయవంతంగా నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ“చీలికతో కూడిన అయోర్టిక్ ఆర్చ్ అనూరిజమ్లు ప్రాణాంతకం, ప్రాణాలు కాపాడడానికి ఖచ్చితమైన శస్త్రచికిత్స నైపుణ్యం అవసరమన్నారు.ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ వంటి అధునాతన పద్ధతులను ఉపయోగించి, ఆర్చ్ను పునర్నిర్మించగలిగామనీ తెలిపారు.సాధారణ రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామనీ అన్నారు. సర్జరీ తర్వాత పేషేంట్ చాలా బాగా స్పందించారు,స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారనీ స్పష్టం చేశారు.శస్త్రచికిత్స తర్వాత, నాగయ్య ఎటువంటి పెద్ద సమస్యలు లేకుండా సజావుగా కోలుకున్నారని,12జూన్ 2025న డిశ్చార్జ్ అయ్యారన్నారు.యశోద హాస్పిటల్స్ నైపుణ్యాన్ని మరో సారి హైలైట్ చేస్తుందన్నారు.గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలక్పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని వివరించారు.వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు..ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది. అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది.

## మానకొండూర్ - వేగురుపల్లి
# రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

ఎమ్మెల్యే కవ్వంపల్లికి కాంగ్రెస్ నేతల వినతి

మానకొండూర్, ప్రభాత వార్త:



మానకొండూరు నుండి వేగురుపల్లి వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు వెల్ది గ్రామ మండల కాంగ్రెస్ నేత గుజ్జ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ననుమాల బాపు రావు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.మానకొండూరు నుండి జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా రహ దారి గుంతలు గుంతలు మారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందన్నారు. పలు గ్రామాల ప్రజల సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యేకు విన్నవించారు. గత బిఆర్ ఎస్ పాలనలో ప్రజా సమస్యలను, రహదారులు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో మండల ప్రజలు రోడ్లపై ప్రయాణించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దావ్య శ్రీనివాస్ రెడ్డి, గుడాల మహేందర్ ఉన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్,( తిమ్మాపూర్),ప్రభాతవార్త:



మానకొండూర్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్లో మానకొండూర్ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితితోపాటు వివిధ అభివృద్ధి పనులపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఇటీవల కురిసిన వర్షాలు,వరదల వల్ల మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్ల గురించి ఎమ్మెల్యే అధికారుల నుంచి ఆరా తీశారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల విషయమై ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదనలు పంపారా అని ఆయన సమావేశంలో ప్రశ్నించారు. మండలాల వారీగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ రహమాన్, డెప్యూటీ ఈఈలు మంజులాభార్గవి, రవి ప్రసాద్, ఏఈలు సురేందర్ రెడ్డి, ప్రవీణ్, మల్లేశం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన
# అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



వాలీబాల్ క్రీడా విశ్వ క్రీడా అని, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వాలీబాల్ క్రీడాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉండడమే కాకుండా ఆ క్రీడ ద్వారా నైపుణ్యం పెంపొం దించగలుగుతామని తెలిపారు.ముఖ్యంగా అగ్రదేశాలైన కెనడా,రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాల్లో సైతం ఈ క్రీడకు చాలా ప్రత్యేకత ఉందన్నారు.ఈ క్రమంలో ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో పాఠశాల చెందినటువంటి విద్యార్థులు జి .స్ఫూర్తి,డి. శ్రీహిత అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే,రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం అవకాశాలను కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతలకు పుష్ప గుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

మన గ్రోమోర్ పై 6ఏ కేసు నమోదు

రూ.21 లక్షల ఎరువుల స్టాక్ సీజ్

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎరువుల దుకాణాలలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, అక్రమాలకు పాల్పడినా షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళ వారం మానకొండూర్ మండల కేంద్రంలోని మన గ్రోమోర్, కేడిసిఎంఎస్ ఎరువుల దుకాణం,మండలంలోని వెల్ది, పచ్చునూరు, అన్నారం, గ్రామాల లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, ఎరువులనిల్వ నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. మానకొండూరు కేంద్రంలోని మన గ్రోమోర్ షాపు నుండి 50 బస్తాల యూరియా శుక్రవారం రాత్రివేళ అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్థానికులు పట్టుకొని మండల వ్యవసాయ అధికారికి అప్పగించగా, పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం పై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి మన గ్రోమోర్ ను తనిఖీ చేసి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ.. మన గ్రోమోర్ పై 6ఏ కేసు నమోదు చేసామని, షాప్ లో నిల్వ ఉన్న రూ.21 లక్షల ఎరువులను స్వాధీనం చేసుకొని కేడీసీఎంఎస్ ఎరువుల దుకాణానికి తరలించినట్లు తెలిపారు. మన గ్రోమోర్, వివిధ షాపుల్లో చేపట్టిన తనిఖీ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలతో పాటు షాపు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధికారి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ హరీష్ ఉన్నారు.

# ఊరి పేరునే.. ఇంటిపేరుగా మార్చుకున్న దివంగత నేత సింగాపూర్ రాజేశ్వర్‌రావు..

## హుజురాబాద్‌లో.. ఘనంగా 95వ జయంతి వేడుకలు.. తాత ఆశయాలు కొనసాగిస్తా.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తన ఊరిపేరు సింగాపూర్‌ను ఇంటిపేరుగా ముద్రపడి గల్లీ నుండి ఢిల్లీదాక సింగాపూర్ రాజేశ్వర్‌రావు అన్న పేరు ఆ రోజుల్లో తెలియని రాజకీయ పార్టీల నేతలు ఉండరు.. అంటే అతిశయోక్తి కాదు. ఆశించిన వారికి తనకు తోచినంతగా సహకారం అందించి, బడుగు వర్గాల ప్రజల పక్షాన నిలబడడమే ఆయన రాజనీతాజ్ఞకు నిలువెత్తు దర్పణం. ఒడితల రాజేశ్వర్‌రావుగా ఆయన నామకరణం ఉన్న సింగాపూర్ రాజేశ్వర్‌రావుగానే దేశ ప్రజలకు సుపరిచితం. అలాంటి ప్రజాసేవకుడు సింగాపూర్ రాజేశ్వర్‌రావును హుజురాబాద్ గడ్డమీది ప్రజలు చరిత్రలో ఎన్నడు మరవకుండా ఆయన జయంతులను, ఆయన వర్ధంతులను ఘనంగా జరుపుకుంటూ, ముందు తరాలకు ఆయన చేసిన స్ఫూర్తిని మార్గదర్శకంగా చూపిస్తూ ముందుకు సాగుతున్న హుజురాబాద్ ప్రజలు ఎప్పుడు మంచికి అండగానే నిలుస్తారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ దివంగత ఎంపి ఒడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు 95వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో మంగళవారం ఘనంగా వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు వందల సంఖ్యలో తరలివచ్చి పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్‌లో గల సింగాపూర్ రాజేశ్వర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వందలాది పూలదండలతో ఆయన విగ్రహాన్ని పుష్పభిషేకంగా మార్చారు. సింగాపూర్ రాజేశ ్వర్‌రావు మనమడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబులతో పాటు కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగాపూర్ రాజేశ ్వర్‌రావు మనమడు ఓడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదల పక్షాన నిలబడి వారికి కనీస అవసరాలు తీర్చుడానికి ప్రయత్నం చేసాడని, గల్లీ నుండి ఢిల్లీ వరకు అందరిలో కలివిడిగా మెదిలి, హుజురాబాద్ అభివృద్ధికి తన వంతు సహాయం చేసారని వారు గుర్తు చేసారు. తాత ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలకు, సేవ చేయడంలో ప్రణవ్ బాబుగా ఎప్పటికి ముందు ఉంటారని, రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ మరింత సేవ చేస్తారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. హుజురాబాద్ ప్రాంతానికి ఒడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు సేవలు మరవలేనివని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ అధారిత

ప్రాంతం కావున ఇక్కడి రైతుల అవసరాలను గుర్తించి అప్పుడే కాకతీయ కెనాల్ ఈ ప్రాంతానికి రావడానికి కృషి చేసారని, వారి కృషి వల్ల ఈనాడు హుజురాబాద్ ప్రాంతం పాడి పంటలతో సస్యశామలంగా ఉందని అన్నారు. తాగునీటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు మంచినీటిని ఇంటి ఇంటికి అందించేందుకు అప్పటి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సుమారు ఎనిమిది కోట్లు అనాడే మంజూరు చేయించి 33గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం కృషి చేసారని అన్నారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ప్రజలు కుటుంబ సభ్యులుగా ఉంటూ మరింత ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాములు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, వీణవంక మండల కాంగ్రెస్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్దికుమార్, మహిళా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అధ్యక్షురాలు పుల్ల రాధ, పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, జమ్మికుంట మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేళ్ల మహేందర్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, ఖాజీపేట శ్రీనివాస్, మహ్మద్ సజ్జు, పొనగంటి రాము, పాతకాల అనిల్, జాఫర్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాలు పంచుకున్నారు.



# హుజురాబాద్‌లో.. ఓడితల ప్రణవ్ చేతుల మీదుగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలో అనేక కారణాల వల్ల అనారోగ్యాలపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయి, మందులకు సరిపడ చేతిలో చిల్లిగవ్వలేని ఎంతో మంది నిరుపేదలకు హుజురాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) నిధుల నుండి ఇప్పటికే వేలాది మందికి కోట్లాది రూపాయల ఆర్థిక సహకారం అందించగా, మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్యన హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి తరలివచ్చిన లబ్దిదారులకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా 147మంది సుమారు 54లక్షల 31వేల 500 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసారు. హుజురాబాద్ పట్టణంలో 14 కుటుంబాలకు 5లక్షల 14వేల రూపాయలు, హుజురాబాద్ మండలంలో 38కుటుంబాలకు 12లక్షల 55వేల రూపాయలు, జమ్మికుంట మండలంలో 13కుటుంబాలకు 4లక్షల 49వేల 500రూపాయల విలువ గల చెక్కులను, జమ్మికుంట పట్టణంలో 17 కుటుంబాలకు 6లక్షల 19వేల రూపాయల విలువ గల చెక్కులను, ఇల్లందకుంట మండలంలో 12కుటుంబాలకు 4లక్షల 25వేల రూపాయల విలువ చెక్కులను, వీణవంక మండలంలో 28కుటుంబాలకు 11లక్షల 18వేల రూపాయల విలువ గల చెక్కులను, కమలాపూర్ మండలంలో 25 కుటుంబాలకు 9లక్షల 87వేల 500 రూపాయల విలువ గల చెక్కులను ప్రణవ్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్ధికి వారి ఆరోగ్యాలకు భరోసాగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మంజూరు చేసిన ఈ చెక్కులను కాలయాపన జరగకుండా 24గంటల వ్యవధిలోనే బ్యాంకులలోని మీ ఖాతాలలో చెక్కులను జమ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రణవ్ బాబు లబ్దిదారులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్

మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాములు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, వీణవంక మండల కాంగ్రెస్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్దికుమార్, మహిళా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అధ్యక్షురాలు పుల్ల రాధ, పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, జమ్మికుంట మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేళ్ల మహేందర్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, ఖాజీపేట శ్రీనివాస్, మహ్మద్ సజ్జు, పొనగంటి రాము, పాతకాల అనిల్, జాఫర్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని మెమోరాండం అందజేత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు కలసి జమ్మికుంట,



ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని మంగళవారం ప్రణవ్ బాబు ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం అందజేశారు. దీనికి స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జమ్మికుంటలో కోర్టు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదులకు అందరికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని, ఉమ్మడిగా 30 మంది న్యాయవాదులు కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోలుగూరి సదయ్య, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, ముంజల విజయ్, పింగిలి రమేష్, సుకన్య, శ్రీరామ్, శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలలో శాస్త్రవేత్తల సందర్శన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి, వెంకట్రావు పల్లి, సింగాపూర్ గ్రామాల్లో మంగళవారం శాస్త్రవేత్తలు, అధికారులు పలువురి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, ఏఈఓపి సతీష్ రెడ్డి, రైతులు వంగల వెంకట రెడ్డి, సాయిరాం లు కలిసి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వరిలో ఆకు నల్లి, పాము పొడ తెగులు, దోమపోటు ఉన్నట్లు గమనించారు. ఆకు నల్లి నివారణకు మార్కెట్ లో లభ్యమయ్యే ఒబెరాన్ మందును ఒక మిల్లీ లీటర్/ లీటర్ నీటికి కలిపి దీనితో పాటు టిల్ట్ అనే మందును 1 మిల్లీ లీటర్/లీటర్ వీటికి కలిపి పిచికారి చేయాలని, పాము పొడ తెగులు నివారణకు కాంటాఫ్ ప్లస్ 2 మిల్లీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా నేటివో మందును 100 గ్రా/ఎకరాకు కలిపి పిచికారి చేయాలి, దోమపోటు నివారణకు చెస్ 120 గ్రా/ఎకరాకు లేదా పెక్సలాన్ 97 మిల్లీ/ఎకరాకు కలిపి పంట పై నుండి కింది వరకు తడిచేలా పిచికారి చేయాలి అన్నారు. మందులను ముందు జాగ్రత్తగా పిచికారి చేస్తే రైతులు పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**-మాదక ద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:







మత్తు భవిష్యత్‌ను చిత్తు చేస్తుందని, సరదాలకు పోయి మత్తును అలవాటు చేసుకుంటే భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడుతుందని, మత్తుకు ఎవరూ కూడా బానిసలవ్వద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎంబి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంబి గార్డెన్స్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని, యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరప్, సిఐలు ప్రవీణ్ కుమార్, అనిల్, ఎస్ఐలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టిఎన్‌జివో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

## 19న సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాల ముందు ఎఐటియుసి ధర్నా

**-ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ముస్క సమ్మయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 19న సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాల ముందు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ముస్క సమ్మయ్య తెలిపారు. సింగరేణి ఓసిపి 3 కృషి భవన్, బేస్ వర్క్‌షాప్‌లలో ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కుమ్మక్కై కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే ఎఐటియుసి చూస్తూ ఊరుకోదని అన్నారు. లాభాలు ప్రకటించి, 35శాతం వాటా చెల్లించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సర్క్యులర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టే ధర్నాను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి, యాజమాన్యానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజరత్నం, జీగురు రవీందర్, అన్నారావు, సాంబశివ రావు, యజ రాజయ్య, మోటపలుకుల మహేందర్, కుమారస్వామి, రవీందర్, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ వేణు, గాజుల వీరాస్వామి, బండారి మల్లేష్ తదితరులున్నారు.

## పదిహేను రోజుల పాటు బిజెపి సేవా కార్యక్రమాలు

**-బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంతు గౌడ్ తెలిపారు. సేవా పక్వాడ్ నియోజక వర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో బిజెపి మండల అధ్యక్షులతో మంగళవారం సమావేశంలో మాట్లాడారు. 17న రక్తదాన శిబిరాలు, 18న ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్, చిత్రలేఖనం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 21న నమోమారథాన్, 25న మొక్కలు నాటడం, 28న దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయాలన్నారు. 28న పలువురికి సన్మానం, అక్టోబర్ 2న పలు కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మేర్గు నరేష్, ఊరగొండ అపర్ణ, మాజీ మండల అధ్యక్షులు కోదూరి రమేష్, నాయకులు దండు పవన్ సాయి, కొల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్అండ్‌పిసి అధికారులతో జిఎం సెక్యూరిటీ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఆర్జీ 1, 2, 3, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల సెక్యూరిటీ అధికారులతో జిఎం సెక్యూరిటీ సిహెచ్.లక్ష్మినారాయణ మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిఎం కార్యాలయంకు వచ్చిన జిఎం సెక్యూరిటీ లక్ష్మినారాయణకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ముందుగా పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిఎం సెక్యూరిటి సిహెచ్.లక్ష్మినారాయణ మాట్లాడుతూ సెక్యూరిటీ విధులు నిర్వహించే సమయంలో సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. చెక్ పోస్ట్‌లలో క్లీనింగ్, పరిసరాలలో చెట్ల పొదలు లేకుండా చదునుగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా విధులను క్రమ శిక్షణతో నిర్వహించాలని సూచించారు. సింగరేణి ఆస్తులను కాపాడటంలో ఎస్అండ్‌పిసి డిపార్ట్‌మెంట్ చురుకుగా ఉండాలని సూచించారు. రానున్న రోజులలో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారులు వీరా రెడ్డి, షరీఫ్, షబీరుద్దీన్, జక్కా రెడ్డి, రవి, శ్రీధర్ తదితరులున్నారు.

## నూతన నియామకాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:





బిజెవైఎం యైటింక్లయిన్‌కాలనీ మండల అధ్యక్షులుగా ఐలవేన అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అఖిల్ గౌడ్ నియమితులయ్యారు. మంగళవారం వారి నియామకాన్ని బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ప్రకటించారు. తమ నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, బిజెపి జిల్లా నాయకులు మూకిరి రాజు, నియమించిన బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్‌కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మానేరువాగులో చిక్కుకున్న ఐదు ట్రాక్టర్లు

**పదిమందిని కాపాడిన స్థానికులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి గ్రామంలోని మానేరు పరివాహ ప్రాంతమైన వాగులో మంగళవారం ఉదయం ఐదు ఇసుక ట్రాక్టర్లు వాగులో చిక్కు కున్నాయి. ఇసుక ట్రాక్టర్లు రోజులాగే ఉదయం వాగులోకి ట్రాక్టర్ ఓనర్లు, లేబర్‌లతో కలిసి పదిమంది ఇసుక ట్రాక్టర్లు లోడ్ చేసేందుకు వెళ్లగా వాగులో మానేరు నీటి ఉధృతి ఒక్కసారిగా అతివేగంగా రావడంతో ట్రాక్టర్లు సగానికి పైగా నీట మునిగాయి. సమాచారం అందుకున్న పోలీసులు , గ్రామస్తులు హుటాహుటిన వాగు వద్దకు చేరుకొని వాగులో చిక్కుకున్నారిని తాడు సహాయంతో బయటికి తీసుకవచ్చి ప్రాణాలు కాపాడారు.

## పశువులను గోశాలకు తరలించేందుకు చర్యలు

**-రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రోడ్లపై సంచరిస్తున్న పశువులతో ప్రమాదాలు సంభవిస్తున్నందున వాటిని గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల్లోగా యాజమానులు తమ పశువులను తోలు కెళ్లాలని, ఆ తరువాత రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పశువులను తిరిగి అప్పగించడం కుదరదని తెలిపారు. పశువుల యజమానులు సహకరించి రోడ్లపైకి తమ పశువులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## గుంతలు పూడ్పించిన ట్రాఫిక్ ఎస్ఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ ఆఫీస్ టర్నింగ్ వద్ద రోడ్డు ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతలు మరింత ప్రమాదకరంగా మారాయి. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరిశంకర్, ట్రాఫిక్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి గుంతలు పూడ్పించారు. వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గుంతలు పూడ్పించినందుకు వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దశాబ్దాల కల సాకారం

### అర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరుచేసిన కేంద్రమంత్రిబండి సంజయ్ కుమార్

#### అర్నకొండలో బిజెపి సంబరాలు

**చొప్పదండి ప్రభాతవార్త,**చొప్పదండి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. అర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 30 కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి కొత్తగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధుల నుండి మంజూరి లభించడంతో చొప్పదండి రూరల్ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్థానికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని, గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జూలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు, కొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తరలించడానికి, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.కృతజ్ఞతలు తెలియ జేసిన బీజేపీ నాయకులుతెలంగాణ రాష్ట్రానికి మొత్తం 868 కోట్ల నిధులు మంజూరు కాగా కేవలం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనే 150 కోట్లు వచ్చాయని ఇందులో మూడో వంతు 50 కోట్ల రూపాయలు చొప్పదండి నియోజకవర్గానికి రావడం ఆనందకరమని,ఈ రోడ్డు మంజూరు కోసం



ప్రత్యేక శ్రద్ధ వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకుఈ సందర్భంగా బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అర్నకొండ నుండి రాగంపేట, గోపాలరావుపేట, బూరుగుపల్లి మీదుగా మల్యాల క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఈ సింగిల్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, డబుల్ రోడ్డుగా మార్చాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ రోడ్డు కోసం గతంలో కూడా శ్రీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించడంతోపాటు ఎన్నోసార్లు బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, స్థానిక సంస్థల జెడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూదన్ రెడ్డి, సింగసాని కనకయ్య, గసిగంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకల రాములు, మల్లేశం, వెంకటేష్, దూస చిరంజీవి, పరశురాం , అశోక్ , ఇరుకుల రాజు, బాబు తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## మండల స్థాయి టి ఎల్.ఎం.మేళ

చొప్పదండి ప్రభాతవార్త,




మండల పరిధిలోని అర్నకొండ గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టి ఎల్ ఎం మేళాను ఎంపీడీవో వేణుగోపాలరావు మండల విద్యాధికారి పి మోహన్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసినటువంటి ప్రదర్శనలను సందర్శించి ఎక్కువ సంఖ్యలో ప్రదర్శనలను తయారు చేసిన ఉపాధ్యా యులను అభినందించారు. మండల విద్యాధికారి ఇలాంటి మేళాల ద్వారా ఉపాధ్యాయులలో పోటీతత్వంతో పాటుగా నాలెడ్జ్ షేరింగ్జరుగునని తద్వారా అన్ని ప్రదర్శనలు అన్ని పాఠశాలలకు చేరు నట్లుగా ఉపయోగపడుతుందని తెలిపారు ఆతిథ్యం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రదర్శనల నుంచి ప్రతి సబ్జెక్ట్ నుంచి రెండు ప్రదర్శనలను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి విద్యాసాగర్ రావు వివిధ సంఘాల నాయకులు ములకల కుమార్, శాంతి కిరణ్, రాజమౌళి, ఆనందం,సాయన్న, హరిచరణ్, కనకయ్య మరియు గంగాధర్ లు పాల్గొన్నారు. సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సందర్శించి ఆసక్తితో తిలకించారు.

## బాలికల గురుకులం, సమీకృత వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

#### శిధిల వస్తా భవనాలను తొలగించాలని ఆదేశం



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహ సముదాయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా బాలికల గురుకులంలోని వసతులను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు తమకు డ్రైనేజీ సమస్య ఉందని వివరించారు విద్యార్థులు కల్పిస్తున్న వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత బాలుర వసతి గృహాన్ని సందర్శించారు స్థానికంగా ఉన్న పరిస్థితులను షెడ్యూల్ కులాల సమీకృత బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు వసతి గృహ సముదాయంలో శిధిలావస్థలో ఉన్న బిల్డింగులు ఉండడంతో వాటిని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అయ్యని ఆదేశించారు విద్యార్థులకు సరైన వసతులను కల్పించాలని కోరారు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు బాలికల గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి సంక్షేమ వసతి గృహ అధికారి సత్యనారాయణ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి నరేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికైన మల్యాల బాలురు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన. విద్యార్థులు ఈనెల 9,10 తేదీల్లో తాటి పెళ్లిలో జరిగిన మండల స్థాయి పాఠశాలల కబడ్డీ, కోకో, వాలీబాల్ ,అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని,18 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, మల్యాల మండల జట్టుకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో పాఠశాల బాలురు సుదర్శన్, శివకుమార్, సాత్విక్, రహీం, అజయ్, నవనీత్, అభినయ్, దీక్షి త్, రాజేందర్, దుర్గాప్రసాద్, హర్షవర్ధన్, సంగీత్, రెహాన్, ఆశిష్, అభిరామ్, ఎస్కె హుస్సేన్ ,సాయి చరణ్, వెంకటా చారి లు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుపమ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఎంపికైన క్రీడా కారులను మరియు పాఠశాల పిడి విశ్వప్రసాద్ ను ప్రధానో పాధ్యాయులు అనుపమ, పాఠశాల చైర్మన్ శ్రావణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యం

#### మల్యాల లో మోడీ చిత్రపటానికి క్షీ రాభిషేకం



**మల్యాల, ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు, చొప్పదండి నియోజక వర్గం లోని అర్న కొండ నుండి మల్యాల వరకు రామడుగు ,గంగాధర , మల్యాల మండలాలను కలిపి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ 50 కోట్ల నిధులను మంజూరు చేయించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ,ఈ మేరకు మల్యాల మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి అనంతరం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క మల్యాల మండలంలోని కోట్ల రూపాయల నిధులతో ప్రతి గ్రామ సిసి రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు, కొత్తగా మంజూరైన రోడ్డు నిర్మాణ పనుల తో ప్రజలకు ప్రయాణ దూరం తప్పడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుందన్నారు, ముఖ్యంగా ప్రమాదాలు తగ్గుతాయని , రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి సంజయ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంఘని రవి, రాచర్ల రమేష్, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, జనగామ రాములు ,ఆవుదుర్తి రమ, కందుల వినోద్ ,నీలం రవి ,నక్క ఆనందం బండారి రాజ్ కుమార్, గడ్డం నడిపి మల్లేశం, గడ్డం చిన్న మల్లేశం, సంఘ శంకర్, పులి అనిల్ ,చందు, తాటిపాముల అంజన్న, గాండ్ల మల్లేశం, రమేష్, గడ్డం గౌతం పాల్గొన్నారు

## డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

#### కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని అర్నకొండ గ్రామం నుండి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు కావడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు అన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సి ఆర్ ఐ ఎఫ్ కింద 50 కోట్లు మంజూరు చేసిందని ఈ దీనిలో 40 శాతం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాష్ట్ర వాటాగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడంతో రాష్ట్ర వాటా 40 శాతం కేటాయించారని వారు పేర్కొన్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందున్నారని అన్నారు గతంలో ప్రజలు ఈ సింగిల్ రోడ్డుపై అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని రోడ్డు నిర్మాణంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాలను కొనసాగిస్తారని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు



## నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తాం

#### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర,ప్రభాత వార్త: ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. గంగాధర మండలం నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగా ధరలోని ప్రజా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి ప్రభుత్వం రూ. 23 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళనకు గురికావద్దని, అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు

## బిజెపి ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన సైనిక చర్యతో తెలంగాణకు విమోచనం లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కోరిక మేరకు ప్రభుత్వమే అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్, తిర్మందాస్ సత్యనారాయణ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

### చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పాల్గొని, చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాం టిదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.మంగళవారం రోజున మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఏ అనిల్ కుమార్ మండల ఎంపీడీవో నరేష్ కుమార్, కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, అధికారులు , పిసిసి కార్యవర్గ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికింద ఎండపల్లి మండల వ్యాప్తంగా 27 మంది లబ్ధిదారులకు, సుమారుగా 9.09,000 రూ.చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా 65 మంది లబ్ధిదారులకు 20,లక్షల 46000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన వీరవేణి రాజకుమార్ అనే యువకుడు కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. రాజకుమార్ మరణం దురదృష్టకరమని పేర్కొంటూ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## విశ్వకర్మను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గాయత్రి మాత (విశ్వబ్రాహ్మణ) సంఘ భవనంలో నెలకొల్పిన విశ్వకర్మ భగవానుని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం, యువజన సంఘం సభ్యులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు అనంతరం ఈశ్వర్ స్వామివారి ని దర్శించుకున్నారు. విశ్వ బ్రాహ్మణ పురోహితులు ఆశీర్వచనం చేసిన అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు,సభ్యులు స్వామివారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల,పట్టణ అధ్యక్షులు భలభక్తుల కిషన్,పోలకల రాజ గణేష్,మాజీ అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య,పురోహితులు కట్ట సత్యనారాయణ, ఎదులాపురం భాస్కరాచారి, రేవల్లి తిరుపతి చారి, సంఘ, యువజన సంఘ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న సింగర్ వరం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంను తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి ముందుగా కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వేములవాడ-సిరికొండ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ-సిరికొండ రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ నిధులు రూ.23కోట్లు మంజూరు అయ్యాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలో పలు రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రిని కోరగా, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ద్వారా ఈ నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వేములవాడ-సిరికొండ రోడ్డు సుమారు 18 కిలోమీటర్ల మేరకు వేములవాడ రూరల్ మండలం హన్మాజీ పేట గ్రామ శివారు 10/02 కిలోమీటర్ల నుంచి కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, భూక్యరెడ్డి తండా మీదుగా ఆజ్మీరా తండా శివారు 28/0 వరకు సుమారు 18 కిలోమీటర్ల వరకు 23 కోట్ల కేంద్ర నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని స్వయంగా కలిసి కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడ ప్రజల పక్షాన ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కిక్ బాక్సింగ్‌లో అదరగొట్టిన ఆదర్శ యుపిఎస్ విద్యార్థినీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వరంగల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ యుపిఎస్ స్కూల్ విద్యార్థినీలు అదరగొట్టారు. పాఠశాల విద్యార్థులు కే.వర్షిని, వై.శాన్వి, ఎం.కృతిక, ఎస్.శ్రీహిత, పి.శాన్వి, 2జె.వర్షిత కిక్ బాక్సింగ్‌లో అద్భుత నైపుణ్యం ప్రదర్శించి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మంగళవారం వీరిని పాఠశాల స్కూల్ కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రిన్సిపాల్ సుజాత, కిక్ బాక్సింగ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ బండారి సంతోష్, పెద్దపెల్లి జిల్లా కిక్ బాక్సింగ్ ఇంచార్జ్ కర్ర వెంకటేష్ అభినందించారు.



# వేములవాడ వార్త

## ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



సెప్టెంబర్ 14వ తేదీ హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, హిందీ దివాస్ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్, మోడల్ మేకింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు, హిందీ భాష యొక్క ప్రాముఖ్యత గురించి ప్రధానో పాధ్యాయులు జితేందర్ విద్యార్థులకు వివరించారు,ఈ కార్యక్రమం లో హిందీ ఉపాధ్యాయులు ఈగ శ్రీనివాస్ ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, మహేష్, బన్నాజీ, మంద శ్రీనివాస్,కార్తీక్, సాగర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### -ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాబోయే ఖరీఫ్ వంట కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.చైర్మన్ మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ పంట వరి ధాన్య కొనుగోలులో రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైతులు శ్రమించి తమ పండించిన ధాన్యాన్ని దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఏడిఏ రామచంద్రం, ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, డైరెక్టర్లు చెట్ల కిషన్, విజయభాస్కర్, మేకల మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి ,శ్రీరామ్ అంజయ్య ,లింగంపల్లి మహేష్, అదువ తిరుపతి ,దేశెట్టి లక్ష్మీరాజ్యం ,బాలసాని శ్రీనివాస్, మన్నే గంగరాజు, తౌటు లావణ్య, ఆజ్మీర అంజి నాయక్, కర్ర భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి సింగిల్ విండో ప్రత్యేక అధికారిగా లచ్చయ్య

చందుర్తి సెప్టెంబర్ 16 ప్రభాత వార్త:

చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ప్రత్యేక అధికారిగా, పర్సన్ ఇన్చార్జిగా లచ్చయ్య నియామకమయ్యారు, సింగిల్ విండో చైర్మన్ ల పదవీకాలం ముగియడంతో కొన్ని సింగిల్ విండో లకు చైర్మన్ల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా చందుర్తి, ననుగుల సహకార సంఘాలకు పర్సన్ ఇన్చార్జిలను నియమించారు జిల్లా సహకార అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్టర్ గా పనిచేస్తున్న లచ్చయ్యకు చందుర్తి, ననుగుల సొసైటీ బాధ్యతలు అప్పగించారు, దీంతో లచ్చయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన

-పుట్ట మధు ఇంటిముందు ధర్నా

-ధర్నాను అడ్డుకున్న పుట్ట మధు కుటుంబ సభ్యులు

-కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మధ్య ఉద్రిక్తత

-వాతావరణం పోలీసుల చొరవతో సద్దుమణిగిన వివాదం

మంథని ప్రభాతవార్త:





మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దివంగత స్పీకర్ శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పట్ల అనుచితంగా మాట్లాడటం తో పాటు శ్రీపాదరావు విగ్రహాలను తొలగిస్తానని అనడంతో మంగళవారం మంథనిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కమాన్పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ దివంగత స్పీకర్ శ్రీపాదరావు గురించి తప్పుగా మాట్లాడడంతో పాటు ఆయన విగ్రహాలను తొలగిస్తానని ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం మంథని చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పుట్ట మధుకర్ ఇంటి వద్దకు ర్యాలీ గా వెళ్ళి ధర్నా చేపట్టారు. దాదాపు రెండు గంటలపాటు కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు ఇంటి ముందు ధర్నా చేయడంతో పాటు, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారించినను కాంగ్రెస్ నాయకులు వినే పరిస్థితిలో లేకపోవడంతో పరిస్థితి అయోమయంగా మారింది. ఒక దశలో కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు ఇంటిపైన దాడి చేసే అవకాశాలు ఉన్నాయని భావించిన పోలీసులు ఆయన ఇంటి చుట్టూ పోలీసులు పహారాను ఏర్పాటు చేశారు. ధర్నాను కాంగ్రెస్ నాయకులు విరమించే పరిస్థితి లేకపోవడంతో పుట్ట మధు సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ తో పాటు తోపాటు వారి మేన అల్లుళ్ళు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పోలీసుల వద్దకు వచ్చి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు దగ్గర నుండి తన ఇంటి ముందు ధర్నా చేయిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు పుట్ట మధు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనితో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య పోటా పోటీగా వాగ్వాదం జరిగింది. పోలీసులు ఎంత వారించినను ఇరువురి వినే పరిస్థితి లేకుండా పోయింది. బిఆర్ఎస్ నాయకులు పోలీసులను ఒక దశలో తీవ్రస్థాయిలో నిలదీశారు. దాదాపు రెండు గంటల నుండి తమ ఇంటి ముందు కాంగ్రెస్ వాళ్లు ధర్నా చేస్తుంటే పోలీసులు చూస్తూ ఊరుకున్నారని వారే దగ్గరుండి ధర్నా చేయించారని వారు ఆరోపించారు. పరిస్థితి చేయి దాటే విధంగా మారడంతో మంథని ఎస్ఐ , సిఐ లు తమ సిబ్బందితో బలవంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను టిఆర్ఎస్ నాయకులను వేరుగా చేసి పంపించారు. గంటసేపు జరిగిన వాగ్వాదం ఎటు దారి తీస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దివంగత స్పీకర్ శ్రీపాదరావు పైన చేసిన వాక్యాలు నియోజకవర్గంలో దుమ్ము రేపోతున్నాయి. ఈ వ్యాఖ్యల పట్ల ముందు ముందు నియోజకవర్గంలో ఏ విధమైన ఆందోళనలు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతాయేమోనని భయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలు కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్, శశి భూషణ్ కాచే, ఒడ్నాల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, బూడిద శంకర్, తోకల మల్లేష్, పార్వతి కిరణ్ పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మంథని ప్రభాతవార్త:




మంథని పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మంగళవారం మంథని పటేల్ ఐ కేర్ హాస్పిటల్ కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ షుగర్ ఈసీజీ సీబీపీ కంటి పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 400 మంది జనం హాజరై ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నట్లు ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యం మేడగోని వెంకటేష్ కృష్ణ తెలిపారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఊదరి లచ్చయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గుంజపడుగు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్య క్షుడిగా ఊదరి లచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున 400 కుటుంబ సభ్యులు పాల్గొని ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఊదరి బాణయ్య, ప్రధాన కార్యదర్శిగా సాదుల తిరుపతి, కోశాధికారిగా బొంతల రాజశేఖర్, పెద్ద మనుషులుగా ఊదరి శంకర్, కొంతం రాజు, మబ్బు బానయ్య, సాదుల చంద్రయ్య లను ఎన్నుకోవడం జరిగింది. గుంజపడుగు భూలక్ష్మి దేవాలయ కమిటీ చైర్మన్ గా ఊదరి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గా మబ్బు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సాదుల తిరుపతి, కోశాధికారిగా సాదుల శంకర్‌ను ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి ఎన్నికకు సహకరించిన కులస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ముదిరాజ్ కుల సంఘం, భూలక్ష్మి దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేయడం జరిగింది.

## బీజేపీ నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్‌గా అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేశవ్యాప్తంగా జీఎస్టీ పన్ను రేట్లను తగ్గించడం ద్వారా దేశ ప్రజలకు కలిగే మేలును వివరించేందుకు నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ ను చేపట్టింది. ఈ ప్రచారం ద్వారా ప్రజలకు జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక స్థిరత్వంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించ నున్నారు. ఈ ప్రచారాన్ని పెద్దపల్లి జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ పెద్దపల్లి జిల్లా కమిటీని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి నియమించారు. ఈ కమిటీకి అమరగాని ప్రదీప్ కుమార్‌కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీలో సభ్యులుగా కోమళ్ళ మహేష్, మత్స్యగిరి రాము, గుడ్ల వెంకటేష్‌ఉంటారని తెలిపారు. ఈ ప్రచారాన్ని పెద్దపల్లి జిల్లా లో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశామని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా పర్యటించి, జీఎస్టీలో జరిగిన మార్పుల వల్ల ప్రజలకు కలిగే మేలును వివరిస్తుందని పేర్కొన్నారు. ఈ కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి, జీఎస్టీలో తీసుకువచ్చిన మార్పులు సామాన్య ప్రజలకు ఎలా ప్రయోజనకరం అవుతాయో వివరిస్తారని, పన్నుల భారం తగ్గడం వల్ల వస్తువుల ధరలు దిగి వచ్చి, ప్రజలకు ఆర్థికంగా ఊరట లభిస్తున్న విషయాలను విరివిగా తెలియజేస్తారని కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ ప్రారంభమైందని, జీఎస్టీలో పన్ను రేట్లను తగ్గించి, సామాన్య ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలందరూ ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములై, జీఎస్టీ ప్రయోజనాలను అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ప్రచార అభియాన్ ద్వారా, బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేయబడుతుందని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమానికి నాకు బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కి అమరగాని ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్య అన్వేషకులు పాత్రికేయులు

-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్

-ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వార్తల సేకరణకై పరితపించే నిత్య అన్వేషకులు పాత్రికేయులని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా జర్నలిస్టులు పాత్ర వెలకట్టలేనిదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు అక్షర రూపంలో యుద్ధం చేసిన వీరులు జర్నలిస్ట్‌లని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్ (వార్త), సహాయ కార్యదర్శులు అరుకుటి మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, కార్యవర్గ సభ్యులు తిర్రి శంకర్ గౌడ్, నగునూరి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, మర్రి సతీష్ రెడ్డి, తూర్పాటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, రామగిరి చంద్రమౌళి, పహిముద్దీన్, వెన్నం రవీందర్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్ కుమార్, మహబూబ్ తదితరులున్నారు.

## ఎక్లాస్ పూర్ మాజీ సర్పంచ్ మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:


మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ లోడారి ప్రమీల అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. శాస్త్రులపల్లిలోని నివాసంలో ఆమె మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె భర్త మాజీ సర్పంచ్ లోడారి రాములును పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది

మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ముత్తారం, ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ముత్తారం మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముత్తారం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మందికి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ సురేష్, ఎంఇఓ ఎన్. హరిప్రసాద్, పోతారం హెచ్ఎం లక్ష్మి మ్రరాజం, ఖమ్మంపల్లి హెచ్ఎం దాసరథి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎం పికైన వారికి శాలువా కప్పి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్ మాట్లా డుతూ దేశ భవిష్యత్ కోసం రేపటి పౌరులను తయారు చేయడంలో ఉపా ధ్యాయులదే కీలక బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పలువురికి మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ,ఇంటివద్ద చికిత్స పొందుతున్న పలువురిని మంగళవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కచ్చు కొమురయ్య వాహన ప్రమాదంలో గాయపడగా, గద్దం దుబ్బయ్య తాటి చెట్టు పైనుండి పడి ప్రమాదవశాత్తు గాయపడగా ,రాపల్లికి చెందిన మారంపల్లి మధునమ్మ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతుండగా వారిని,సంధవేని సతీష్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన జక్కుల వెంకమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్,ఫాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవ రావు,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, బలబక్తుల కిషన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగా రెడ్డి,మాజీ జిల్లా రైతుబంధు సమితి సభ్యులు ఒరగంటి అశోక్ రావు,మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య,మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,నాయకులు మాదాసు తిరుపతి, రమేష్,రాజు మీనయ్య, పోచయ్య, శ్రీను,సామల వీరస్వామి, భోజనపు శ్రీనివాస్, కలకోట సత్యం, కోమల్ల జలంధర్, తాండ్ర కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను రాఘవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రోజు పంపిణీ చేశారు. మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 36 వేల విలువగల సీఎంఆర్ చెక్కులు మంజూరు కాగా వాటిని నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చెక్కుల మంజూరుకు కృషిచేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరపు ప్రవీణ్ గౌడ్ , ఏ ఎం సి డైరెక్టర్ పూట్కూరి సురేందర్ రెడ్డి ,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొలకాని జలంధర్, చిట్యాల శ్రీకాంత్, కుంభల లచ్చిరెడ్డి, నాగులపల్లి మహిపాల్ రెడ్డి, సంధిరెడ్డి గోపాల్ రెడ్డి,కాళ్ళ రాజయ్య , గంగాధర్ , రమేష్ ,రాజేశం, కోమల్ల హనుమంతు, కోల కాని లక్ష్మీ ్మరాజం, నరేష్ ,రాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసిన గ్రామ పాలన అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల శాసనసభ్యులు డా.ఎం. సంజయ్ కుమార్ ని గ్రామ పాలన అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారుఇటీవలే బాధ్యతలు స్వీకరించిన గ్రామ పాలన అధికారులు (జీపిఓ) జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి,శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాళ్లకు శుభా కాంక్షలు తెలిపి,ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ.వకీల్ , జీపీఓ లు బంద తిరుపతి, మనోజ్, సుదర్శన్, జగతి, కిషన్, జితేందర్, మరియు ఇతర జీపీఓ లు పాల్గొన్నారు.

## 108 భోగాలతో విశ్వకర్మకు నైవేద్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విశ్వకర్మ బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం రోజున నిత్య పూజల అనంతరం విశ్వకర్మ భగవానునికి మహిళలు వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లుతో తయారుచేసిన 108 భోగాలను స్వామివారికి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి అందరూ బాగుం డాలని స్వామి వారిని కోరు కున్నారు. గాయత్రి మాత విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండలం లోని పాత్రికేయులకు విశ్వబ్రాహ్మణ పురోహితుల మంత్రో చ్ఛారణలతో ఆశీర్వదించి విశ్వకర్మ సన్నిధిలో స్వామివారి చిత్రపటం అందజేసి కండువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రేవెళ్లి తిరుపతి ,కట్ట సత్యనా రాయణ, ఎదులాపురం భాస్కర్ ఆచార్యులు,సంఘం అధ్యక్షులు పోలకల రాజు గణేష్, మాజీ అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య,ఎదులాపురం నరసింహా చారి, గుగ్గిళ్ళ రాజమౌళి, విశ్వబ్రాహ్మణ సంఘం, యువజన సంఘం సభ్యులు మహిళలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్ పార్టీ




పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని మోడల్ స్కూల్లో మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. సీనియర్ విద్యా ర్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం చెప్పి, సీనియర్లకు జూనియర్లకు మధ్య సత్సంబంధాలు ఎల్లా ఉండాలో, భవిష్యత్తులో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ సత్సంబంధాలు కొనసాగించాలని చెప్పు కుంటూ ఉత్సాహంగా విద్యార్థులు నృత్యాలు చేశారు. విద్యార్థులు ఉత్సా హంతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## చందయ్యాపల్లెలో ఇందిరమ్మ ఇళ్లు పైకప్పు పనులు పూర్తి




బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండలంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారును అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్..జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు పైకప్పు పనులు పూర్తయ్యాయి. చందయ్యాపల్లెలో మంజూరైనా మ్యాకల చిలుకమ్మ ఇందిరమ్మ ఇళ్ళు పనులు మంగళవారం స్లాబ్ పనులు ప్రారంభించి పూర్తి చేశారు.బుగ్గారం మండలంలో 155 ఇందిరమ్మ ఇళ్ళు పనులు ప్రార్భంభకాగా చందయ్యాపల్లెలో మ్యాకల చిలుకమ్మ ఇళ్ళు మండలంలోనే మొట్టమొదటి ఇళ్ళు పైకప్పు వేయగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారు చిలుకమ్మను అభినందించారు. సుభాష్ వెంట మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగునూరి నర్సాగౌడ్, మాజీ సర్పంచులు ఎన్నం కిషన్ రెడ్డి, కొండపల్లి సంతోష్ రావు,తాండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ నాయకులు గట్టు ్నగారం,రాచర్ల మల్లయ్య, చల్ల తిరుపతి,గాదే శంకర్, చుక్క సుధాకర్, కలమడుగు పోచయ్య, మ్యాకల వెంకటేష్, బియ్యాల రాయమల్లు,మ్యాకల ధర్మయ్య, బియ్యాల కొమురయ్య, గద్దం మహేష్, నరేష్ తదితరులున్నారు.

ధర్మపురి వార్త

## స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

ఎండపల్లి, ప్రభాతవార్త:

మహిళా ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అతివలకు అన్ని రకాల వైద్య పరీక్షలు(మెడికల్ టెస్టు) చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సిద్ధమైంది.దానిలో భాగంగా స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అవగాహన, కార్యక్రమం, ఉంటుందని,దీనిలో మహిళలు భాగస్వాములు కావాలని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లవ కుమార్ తెలిపారు,జిల్లా కలెక్టర్ అలాగే జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మండలంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మన జిల్లాలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెప్టెంబర్ 17 , 22 అలాగే 26 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తారని ఉంటుందని, క్యాంపుకు హాజరయ్యే మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని వారు కోరారు.

## విశ్వకర్మను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గాయత్రి మాత (విశ్వబ్రాహ్మణ) సంఘ భవనంలో నెలకొల్పిన విశ్వకర్మ భగవానుని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళ వారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం,యువజన సంఘం సభ్యులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు అనం తరం ఈశ్వర్ స్వామివారి ని దర్శించుకున్నారు. విశ్వబ్రాహ్మణ పురోహితులు ఆశీర్వచనం చేసిన అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు,సభ్యులు స్వామివారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల,పట్టణ అధ్యక్షులు భలభక్తుల కిషన్,పోలకల రాజ గణేష్,పురోహితులు కట్ట సత్యనారాయణ,ఎదులాపురం భాస్కరాచారి, రేవల్లి తిరుపతి చారి, సంఘ, యువజన సంఘ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉట్ల పండగ

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం



ఉట్ల పండుగ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను సాయంత్రం వేళలో దేవస్థానం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లాల్సి ఉండగా వర్షం కారణంతో దేవాలయంలోనే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో స్వామివారి శకటితో ఊరేగింపుగా ఇసుక స్తంభం వద్దకు వెళ్లారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో భాగంగా అర్చకులు, భక్తులు ఉట్లను కొట్టి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు మహేందర్, సాయికిరణ్, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పాపం.. కేంద్ర ప్రభుత్వానిదే..

**-రైతులను తప్పుదారి పట్టించొద్దు..**

**-ఎంపి ఈటల రాజేందర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం**

**- ఓడితల ప్రణవ్‌బాబు**




**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

చేప.. తలాపున నీరు పెట్టుకుని దూపకు ఏడ్చినట్లు.. 8మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు అందులో ఇద్దరు మంత్రులు ఉండి, మీ ప్రభుత్వం నుండి రాష్ట్ర రైతాంగానికి సరిపడ యూరియా తీసుకువచ్చి, రైతుల మన్ననలు పొందాలే కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆడిపోసుకోవడం, ఆరోపణలు చేయడం కేంద్ర ప్రభుత్వ అసమర్ధత కాదా..? గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ పెద్దలు పాలన కొనసాగిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు యూరియా సరఫరా చేసేది.. కేంద్ర ప్రభుత్వం. వచ్చిన యూరియాను రైతుల అవసరాలకు అందుబాటులో ఉంచి, పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వాల పని. అలాంటిది 22 సంవత్సరాల రాజకీయ అనుభవంలో రెండు సార్లు మంత్రిగా, ప్రసుత్తం బిజెపి పార్లమెంట్ సభ్యునిగా ఉన్న ఈటల రాజేందర్ యూరియా కొరత గురించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం రైతులను పక్కదారి పట్టించడం కాదా..? అని మంగళవారం విలేకరుల సమావేశంలో ఓడితల ప్రణవ్ బాబు ఈటల వ్యాఖ్యలు హస్యాస్పదంగా ఉన్నాయని తీవ్రంగా దుయ్యబట్టారు. యూరియా కొరత రాకుండా కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఫర్టిలైజర్ కర్మాగారాల సక్రమ నిర్వాహణ, బయటి దేశాల నుండి అవసరాల సరిపడ యూరియా దిగుమతి చేసుకోవడం ఇలాంటి అవసరాలు అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈటల రాజేందర్‌కు ఈ బిజెపి ప్రభుత్వమే సరఫరా చేసింది. ఇప్పుడు దేశంలోని రాష్ట్రాలందరికి యూరియాను సరఫరా చేసేది.. బిజెపి ప్రభుత్వం కాదా..? అంటూ ఓడితల ప్రణవ్‌బాబు ఈటల రాజేందర్‌ను ప్రశ్నించారు. తోటి పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావుకు యూరియా సరఫరాపై ఉన్న అవగాహన ఈటల రాజేందర్‌కు లేకపోవడం పట్ల ప్రణవ్ ఎద్దేవ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సరఫరాలో విఫలమైతే..? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ ఎన్‌డిఏ కూటమి, మీ ప్రభుత్వం పాలన అక్కడ కొనసాగిస్తున్నది. ఆ రాష్ట్రంలో ఎందుకు యూరియా కొరత ఏర్పడ్డదని కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు ఈటలను సూటిగా ప్రశ్నించారు. రైతుల భారాన్ని తప్పించుకునేందుకు రైతాంగాన్ని రాజకీయంగా తప్పుదారి పట్టించొద్దని, వాస్తవ పరిస్థితులను రైతులు వివరించాలని ప్రణవ్ బాబు హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో యూరియా కొరతపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రణవ్ బాబు డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక ప్రణాళిక బద్ధంగా రైతుల పంటల విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకుని యూరియా సంబంధిత ఎరువులను సరఫరా కోసం కేంద్రానికి ముందస్తుగా ప్రతిపాధనలు పంపామని, తిరిగి రెండోవ సారి పంపడం జరిగిందని, కేంద్రం నుండి రావాల్సిన యూరియా అవసరాలకు తగ్గట్టు ఇవ్వకపోవడంతో ఇక్కడ కొరత ఏర్పడిందని ప్రణవ్ బాబు స్పష్టం చేసారు. మరో వైపు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్) యూరియా సరఫరా విషయంలో పిట్టకథలు చెబుతున్నారని, వారి మాటలు చూస్తే.. బిజెపి, బిఆర్ఎస్ మూలకత్ అయినట్లు బయటపడుతుందని ప్రణవ్ బాబు ఆరోపించారు. కేటిఆర్ తన వ్యాఖ్యలలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని, తానే బహిరంగంగా ఒప్పుకున్నారని, ఆ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారి వద్ద వందల కోట్ల రూపాయలు దొరికితే.. ప్రాజెక్టు రూపకర్త అని చెప్పే కేసిఆర్, కేటిఆర్‌ల దగ్గర ఇంక ఎన్ని కోట్లు దొరుకుతాయని ప్రణవ్ బాబు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, దానికి అనుగుణంగానే రైతులు ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాసి, స్వయంగా పలుమార్లు వెళ్లి, 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తీసుకున్నారని, మరింత యూరియా కావాలని విన్నవించడం జరిగిందన్నారు. రైతుల విషయంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయ లబ్ధికోసం అనుచితమైన మాటలు మాట్లాడడం సరైంది కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాములు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, వీణవంక మండల కాంగ్రెస్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్దికుమార్, మహిళా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అధ్యక్షురాలు పుల్ల రాధ, పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, జమ్మికుంట మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మహేందర్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, ఖాజీపేట శ్రీనివాస్, మహ్మద్ సజ్జు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం

**-విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలి -ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యమిస్తూ గురుకుల వసతి గృహాలలో మౌలిక వసతులతో పాటు అన్ని వసతులు కల్పించామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైట్ మెనూ ను పక్కాగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది.చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో విద్య కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ,అత్యదిక నిధులు మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.మైనార్టీ గురుకుల పాఠశాల ను అనేక సార్లు సందర్శించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాస్మొటిక్,డైట్ చార్జీలు 40శాతం పెంచడం జరిగింది.గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ లు 100 శాతం పూర్తి అయ్యేవిదంగా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని తెలిపారు.పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి వచ్చే ప్రయత్నం చేస్తా...పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని,ప్రభుత్వం దృష్టికి,ముఖ్యమంతి,మంత్రి గార్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.చల్గల్ లో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,ఇంచార్జీ ప్రిన్సిపాల్ రవి, ముకీమ్, నాజిం,పాఠశాలఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## నోరు తెరుచుకున్న మిషన్ భగీరథ గేట్ వాల్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం సుందరగ్గిరి గ్రామం లో మిషన్ భగీరథ గేట్ వాల్ నోరు తెరుచుకొని ప్రమాద కరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గేట్ వాల్ తో బాటు దాని నిండ మురికి నీరు కూడా నిల్వ ఉన్న దృశ్యం మంగళవారం రోజున ప్రభాత వార్త కెమెరాకు చిక్కడం తో క్లిక్ అనిపించడం జరిగింది. గ్రామం లో నిత్యం మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా జరుగుతుందని, ఇలా మురికి నీరులోనే గేట్ వాల్ ఉండటం వలన అవే నీటిని గ్రామ ప్రజలకు అందించడం వలన అనారోగ్యం బారిన పడతామని గ్రామస్థులు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన గేట్ వాల్, దాని నిండ చేరిన మురికి నీటిని వెంటనే తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఓటర్ జాబితా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కట్టుదిట్టంగా నిర్వహించాలి

**◆ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



జిల్లాలో ఓటర్ జాబితా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 2002 ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా తో తాజా ఓటరు జాబితాను కంపేర్ చేసుకుని కామన్ గా ఉన్న పేర్లు పక్కన పెట్టాలని అన్నారు. 2002 తర్వాత కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు వివరాలు క్షేత్రస్థాయిలో వెరిఫై చేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధి, ప్రస్తుత పోలింగ్ కేంద్రాల పరిధి మ్యాచ్ చేసుకుంటూ ఓటరు జాబితా వెరిఫై చేయాలని, ఈ ప్రక్రియను కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ అంటామని అన్నారు. వేములవాడ సంబంధించి కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. 2002 లో జరిపిన ఎస్.ఐ.ఆర్ తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేయడం జరుగుతుందని అన్నారు . మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేశామని అన్నారు. 40 సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న ఓటర్ల జాబితా వెరిఫై చేయాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రతి బూత్ పరిధిలో మిగిలిన ప్రతి ఒక్క ఎంట్రీ క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ చేసేలా చూడాలని అన్నారు.సెప్టెంబర్ 22 లోపు పాత జాబితా తో కంపేర్ చేసుకుంటు ధ్రువీకరించాల్సిన ఓటర్ జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి నగేష్ సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాబాయి అన్ని మండలాల్లో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

బతుకమ్మ సంబరాలు తెలంగాణ రాష్ట్రానికి నూతన వైభవాన్ని తెస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ లో వైభవంగా నిర్వహించినటువంటి ముందస్తు బతుకమ్మ సంబరాల మహోత్సవ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దుర్గామాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతి ఆరాధించేటువంటి పండుగ బతుకమ్మ పండుగ అని గుర్తు చేశారు.బతుకమ్మ పండుగ ద్వారా వివిధ రకాల పూలను కొలుస్తారని ఆ పూల ద్వారా బతుకమ్మలను పేరుస్తామని చెప్పారు. బతుకమ్మ పండుగ అంటే కష్టం, సుఖం, బంధుత్వం, ప్రేమ, ఆప్యాయత, భయం, భక్తి కలిసి ఉంటాయన్నారు. 1000 సంవత్సరాల క్రితం ప్రారంభమైనటువంటి ఈ సాంప్రదాయం నేటికీ తరగని ఉత్సాహంతో కొనసాగించడం తెలంగాణ కళ వైభవానికి ఒక గొప్ప నిదర్శనమని చెప్పారు..తెలంగాణ సాంస్కృతిక రంగానికి నిదర్శనం బతుకమ్మ పండుగ అని ఈ వేడుక దేశ విదేశాల్లో సైతం చాలా వైభవంగా ఆకాశమే హద్దుగా జరుపుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సి ఎస్ఆర్ నిధులతో ప్రధాని మోదీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 49 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల గంగారాం, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు గంట అశోక్, మండల ప్రధాన



కార్యదర్శి మల్లేష్ యాదవ్, గణేష్ రెడ్డి, నాగరాజుగౌడ్, దేవేందర్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, ఆంజనేయులు, ప్రభాకర్ లతోపాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయ బృందము విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాబు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జాతీయ మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడ బాబు మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ పేర్కొన్నారు. మండలములోని రేపాక గ్రామానికి చెందిన బాబు మాల సోదరులకు చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని పదవి కట్టబెట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మాల సోదరుల అభ్యున్నతికి మరింత బాధ్యతగా పని చేస్తానని తెలిపారు.

## యూరియా కోసం పడి కాపులు

*వలిగొండ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని పిఏసీఎస్ సెంటర్ కు యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు మంగళవారం పడి కాపులు కాస్తూ ఉదయం 6 గంటల నుండి క్యూ కట్టారు. ఎట్టకేలకు అధికారులు వచ్చి ముందుగా టోకెన్ తీసుకోవాలని ఒకరికి ఒక బస్తా మాత్రమే యూరియా అందిస్తామని అనడంతో కుటుంబ సభ్యులు అంతా ఇల్లు,అకిలి వ్యవసాయం విడిచి బస్తా యూరియా కోసం బారులు తీరారు. ఈ ఒక్క బస్సు తీసుకొని ఏం చేసుకోవాలని రైతులు ఆగ్రహం చెందగా పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు. సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడుతూ రైతులందరికీ త్వరితగతిన యూరియా అందెలా చొరవ తీసుకుంటాం ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా అందించారు.

## ఎల్లయ్య కుటుంబానికి హార్దిక సాయం.

*తిరుమలగిరి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన పుల్లూరి.ఎల్లయ్య అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న వారి అంతిమ యాత్ర లో భాగంగ అంబేద్కర్ యువజన సంఘంవెలిశాల ఆధ్వర్యంలో "బహుజన యుద్ధనౌక ఏపూరి.సోమన్న వారి కుటుంబ సభ్యులకు రూపాయలు "10000. పుల్లూరి రమణ కు అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి కుటుంబానికి అండగా ఉన్నామని అధర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చా దు

## గంజాయి కేసులో యువకుడి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మామిడి శ్రీకాంత్ (27) సంవత్సరాలు అనే గంజాయి నిందితుణ్ణి మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సి ఐ మొగిలి తెలిపారు.నిందితుడు కారు డ్రైవర్ గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడినట్లు పేర్కొన్నారు.గంజాయి కి అలవాటు పడి కరీంనగర్లో ఉన్న దమ్మని అరవింద్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి సేవించడం మూతో పాటు ఇతరులకు అమ్మే వాడని తెలిపారు.3 రోజుల క్రితం కొనుగోలు చేసిన గంజాయిని మండలంలోని చుట్టు పక్కల గ్రామాల్లో అమ్ముదానికి ప్రయత్నించగా జంగ్గారెడ్డి పల్లి కమాన్ వద్ద శ్రీకాంత్ ను మంగళవారం పట్టుకున్నామన్నారు.అతని వద్ద 43 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం,మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సి ఐ పేర్కొన్నారు.

## భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, వినతి




*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

:రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి930 రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బుక్ వాల్యూ కాకుండా బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి వలిగొండ మండలాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాలలో 455 ఎకరాలు భూసేకరణ చేసి 42 కిలోమీటర్ల పొడవున జిల్లా గుండా రహదారి నిర్మాణం కానున్నదని అన్నారు. బహిరంగ మార్కెట్లో ఎకరం కోటి నుండి మూడు కోట్ల వరకు ధర పలుకుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఎకరాకు 24 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం సమంజసం కాదని దీన్ని పున పరిశీలన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు,రైతులు కళ్లెం రాఘవ రెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,పాక మల్లేశ్ యాదవ్,గూడూరు బుచ్చి రెడ్డి,భూపాల్ రెడ్డి, బాణాల ఎల్లారెడ్డి,వారల శేఖర్ రెడ్డి, వారల సుదర్శన్ రెడ్డి దితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గోపి మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది అన్నారు. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైంది అని భారత్ మాతా కీ జై నినాదం శిక్షా అర్హత అయ్యింది అన్నారు.భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం నిషేధమైందని అన్నారు. మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడం జరిగిందన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం సహా మహారాష్ట్ర, కర్నాటకలోని పలు జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని అన్నారు.ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తేవడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు. ఒక ప్రాంతానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిన రోజంటే అది పెద్ద పండగ రోజు అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి కర్నే హరీష జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి భాగయ్య , జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్ , చందుపట్ల లక్ష్మారెడ్డి , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రమేష్ , లకుపతి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ఆత్మ హత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి గ్రామానికి చెందిన అజ్మీరా విఠల్, తన భార్య తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. తనను, తన భార్యను కొడుకు, కోడలు పోషించడం లేదంటూ గడ్డి మందు తాగాడు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ వృద్ధుడిని తన వాహనంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించాలని సూచించారు. వైద్యులు ఐ సీ యూ లో ఉంచి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, బీపీ, పల్స్ బాగానే ఉన్నాయని డీఎంహెచ్ఓ తెలిపారు.

## పర్యావరణం కాపాడటంలో మేమే ముందుంటాం

*రామన్నపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

:పర్యావరణం కాపాడటంలో మేమే ముందు ఉంటామని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మంగళవారం నాడు ఆ పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యెడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగాలపాలు అవుతున్నమని, దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ బత్తుల గణేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో మండల స్థాయి కళోత్సవాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య సమక్షంలో మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి కళోత్సవాలు జరిగాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలకు చెందిన 12 రకాల అంశాలలో 90 మంది



విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో విద్యతో పాటు 64 కలలలో కొన్నింటిలోనైనా ప్రావీణ్యత పొందాలని అన్నారు. మన దేశం కలలకు పుట్టిళ్ళని, తెలంగాణలోని గ్రామీణ ప్రాంతంలో అనేక గ్రామీణ కలలు ఉన్నాయన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి కళోత్సవాలు దోహదపడతాయని అన్నారు. సోమవారం నిర్వహించిన టిఎల్ఎమ్ మేళాలో 194 టిఎల్ఎం అంశాలు రాగా వాటిలో పదింటిని ఈనెల 18న జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. 12 రకాల అంశాల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. తిరుమల, అనురాధ, సంపత్, సతీష్, కూర్మాచలం, వెంకటేశ్వర్లు, సీఆర్పీ దామోదర చారి, రవిబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన స్థాయిలు మెరుగుపరచాలి

### -- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశం

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థుల అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని 7,8,10 తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని, డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.... విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, ఎంపీడీవో బాబు, మండల తహశీల్దార్ సురేష్, ఆర్ఐ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ అనిత, తదితరులతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.





## సెకండ్ ఏఎన్ఎమ్ ల ముందస్తు అరెస్టు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎమ్ లు మాట్లాడుతూ.. గత 16 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎమ్ గా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో కొనసాగుతున్న తమను ఇన్ని రోజులు ఎన్సీడీ ఆన్లైన్ లేకుండా ఆఫ్లైన్ లో చేసేవాళ్లమని, ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ లో కూడా చేయాలని రాష్ట్ర మరియు జిల్లా అధికారులు తమపై ఒత్తిడి తీసుకొస్తున్న సందర్భంగా తాము కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా తమను ముందస్తు అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టు చేయడం సరికాదని అన్నారు. 16 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగరీత్యా సంబంధించిన ఏ రిపోర్ట్ అయిన ఆఫ్లైన్ లోనే చేస్తామని, ఆన్లైన్ లో చేయమని ఒత్తిడి చేయకూడదని, రెగ్యులర్ ఏఎన్ఎం లకు ఇచ్చే జీతాలు అలవెన్స్ అన్ని వారితో పాటు సమానంగా ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఏ శాఖలో లేని విధంగా గత 16సంవత్సరాలుగా తాము వైద్య శాఖలో రెండవ ఏఎన్ఎమ్ లుగా కొనసాగుతున్న తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనకలక్ష్మి ్మ, సుశీల, రజిత, స్వప్న, కల్పన, సత్య, స్వర్ణలత, వజ్ర తదితరులు ఉన్నారు.

## 18న ములుగు జిల్లాకు సీఎం రాక

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు రానున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో భాగంగా మేడారం వస్తున్నట్లుగా అధికారులు, రాజకీయ వర్గాలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత హోదాలో మేడారం వనదేవతల వద్దకు వచ్చి తల్లుల ఆశీస్సులతో ఇక్కడి నుండి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో గెలవడమే గాక కాంగ్రెస్ పార్టీ మెజారిటీ



సభ్యులతో గెలుపొందడంతో ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడారం రానున్నారు. వాస్తవానికి ఈనెల 13వ తేదీన మేడారం వస్తారని ప్రోగ్రాం నిర్ణయం అయిన నేపథ్యంలో అనివార్య కారణాల వల్ల ఆయన రాక వాయిదా పడింది. దీనితో తిరిగి ఈనెల 18 ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ వద్దకు వస్తారని ప్రోగ్రాం నిర్ణయించనైనది. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం మహా జాతర జరగనుంది. జాతరకు మునుపెన్నడూ లేని రీతిలో ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించనుంది. అలాగే శాశ్వత అభివృద్ధి పనుల కోసం రూపాయలు 236 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మాస్టర్ ప్లాన్ కింద రహదారులు, వసతి గృహాలు, సౌకర్యాల కేంద్రాలు, శాశ్వత మౌలిక వసతులకు నిర్మాణం చేపట్టనున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం పట్ల జిల్లాలో చర్చ నీయాంశంగా మారింది. మునుపెన్నడూ లేని రీతిలో మంత్రి సీతక్క ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ అత్యధికంగా నిధులు కేటా యించడం పట్ల మేడారం భక్తుల్లో, గిరిజనుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

## పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 16

నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ ని జిల్లా ఎస్పీ సరిస్చంద్ర పవ మంగళవారం తనిఖీ చేశారు ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయు కార్యక్రమంలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ లోనే రికార్డులను ఆయుధాలను తదితర వాటిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తుల గురించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న స్థానిక సంస్థలు సమీపిస్తుండడంతో జాగ్రత్తగా వివరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు సిఐ శ్రీను నాయక్ ఎస్ఐ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ని తరిమి కొట్టండి....

## -- సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ని తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు సుంకరి సంపత్ పిలుపు



నిచ్చారు. సాయుధ పోరాటం వార్షికోత్సవం పురస్కరించుకొని వీణవంక బస్ స్టాండ్ లో సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ అధ్యక్షతన అమర వీరుల స్థూపానికి కార్మికులు నివాళులు అర్పించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ విమోచన దినాన్ని రాజకీయంగా వాడుకోవాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పోరాటం ఎందుకోసం జరిగిందని, పోరాటంలో పాల్గొన్న ప్రజలను అడుగుతే తెలుస్తుందని, పోరాటంలో పాల్గొనని బిజెపి కి ఏమి తెలుస్తుందని విమర్శించారు. కమ్యూనిస్టు పుట్టు పూర్వోత్తరాల నుండి తెలంగాణలో జరిగిన తీరు తిన్నెల సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎన్. ఓదెలు, వై. రమేష్, రాజు, రమేష్, రాజేందర్, మేఘనాథ్, కుమార్, రాజేష్, రాజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్ఎం మేళా

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను బోధించడానికి అవసరమైన బోధనోపకరణాలను మండల పరిధిలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అద్భుతంగా తయారు చేశారు. జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల కోర్కల్ నందు నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి సుద్దాల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం కావడానికి లో కాస్ట్.... నో కాస్ట్ తో తయారు చేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని తెలియజేశారు. వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చాలా తక్కువ ఖర్చుతో ఉపయోగకరమైన బోధనోపకరణాలు తయారు చేశారని, ఈ సందర్భంగా వారందరికి అభినందనలు తెలియజేశారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతి రెడ్డి, అమరేందర్, శ్రీకాంత్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, చంద్రశేఖర రావు, కరుణాకర్ రెడ్డి, నాగిరెడ్డి, మధు, జ్యోతి, విమల, శారద పద్మావతి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో రైతు అవగాహన సదస్సు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఇన్సెక్టిసిడ్ ఇండియా లిమిటెడ్ (ట్రాక్టర్ బ్రాండ్) కంపెనీ ఆధ్వర్యంలో ఒక స్పెషల్ రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతు సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని వరిలో, పత్తి, మిరప పంటలలో ఎదురయ్యే ఛాలెంజ్ ల గురించి డీటెయిల్ గా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి పాల్గొని పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు షింవా, హర్క్యూల్స్ వాడకం గురించి వివరించారు. అదే విధంగా వరి పంటలో తెగుళ్ల నివారణకు ఇజుకి, పల్సర్ వాడే విధానాన్ని కూడా వివరించారు. కంపెనీ ప్రతినిధులు జై చంద్రమౌళి, ఏ. రంజిత్ కుమార్, టి. హరీష్ ఈ సదస్సులో పాల్గొని రైతులకు విలువైన సమాచారం అందించారు. రైతులు తమ పంటలలో ఎదురయ్యే సమస్యల గురించి తెలుసుకోవడానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిస్వార్థంగా విశిష్ట సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజలకు నిస్వార్ధంగా పనిచేస్తూ విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని, ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, నూతన గ్రామ పరిపాలన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెండి, బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణ వెండి, బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగానూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ స్వరూప, రంగు శ్రీనివాస్, మస్రత్ తదితరులున్నారు.

## అధికార పార్టీ నేతల కనుసన్నల్లో అధికారుల కుమ్మక్కు

తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్‌లో ట్రాన్స్ ఫర్ డ్యూటీ ఫండ్స్‌కు సంబంధించి ఏడు ప్యాకేజీల టెండర్లు అధికార పార్టీల కనుసన్నల్లో అధికారులతోపాటు కాంట్రాక్టర్లు కుమ్మక్కై దక్కించుకున్నట్లు కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపించారు. సుమారు 1313.70 లక్షల నిధులకు సంబంధించి కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్క్ సంబంధించి కాంట్రాక్టర్లందరూ ఒక రింగ్ (ముఠా)గా ఏర్పడి స్థానిక మున్సిపల్ ముఖ్య అధికారి, అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారని అన్నారు. దీంతో సర్కారుకు వచ్చే ఆదాయానికి గండి కొడుతూ దాదాపు కోటిన్నర రూపాయలు చేతులు మార్చుకున్నారని పేర్కొన్నారు. అతి తక్కువ పర్సంటేజ్ లెస్‌తో నిబంధనలకు విరుద్ధంగా అనర్హులైన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారని పేర్కొన్నారు. వారికి అనుకూలంగా ఆర్‌సిసి పైపులు ఉండగా వాటిని మార్చి మట్టి పైపులు పెట్టి కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధంగా టెండర్లను ఇప్పించి వారి అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఈ క్రమంలో రామగుండం కార్పొరేషన్ ముఖ్య అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను వివరణ కోరగా, ఏది కూడా మాకు సంబంధం లేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని అన్నారు. ఈ విషయంలో లిఖిత పూర్వకంగా ఇవ్వమని అడిగితే అధికార రాజకీయ ప్రతినిధిగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో ఈ ప్రాంతంలో టెండర్ల విషయంలో ప్రభుత్వానికి అధిక ఆదాయం చేకూరే విధంగా ఉండేదని, అయితే ఈసారి వన్ పర్సెంట్‌తోనే కాంట్రాక్టర్లు కుమ్మకై టెండర్లు దక్కించుకోవడం ఏంటని ప్రశ్నించారు. వీరందరికీ అధికార పార్టీ నాయకుల అండదండలతో వ్యవహారం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన సువర్ణ దుర్గ సేవా సమితి సభ్యులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన సువర్ణ దుర్గ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.సువర్ణ దుర్గ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో శ్రీ రామ చంద్ర కళ్యాణ వేదిక ధరూర్ క్యాంప్ లో నవమ శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నివాసంలో కలిసి అందజేశారు.

## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా

టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) ద్వారా పాఠాలు సులభతరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;





జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మంగళవారం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కార్యక్రమం సందర్శించిన కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకు సాంకేతికత వేగంగా విస్తరిస్తోందని అందువల్ల విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్య అందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు సులభతరంగా బోధన చేసే విధంగా టిఎల్ఎం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా పాఠాలు బోధించాలని మరియు టి ఎల్ ఎం తప్పనిసరిగా వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా రీడింగ్, రైటింగ్ లకొరకు టిఎల్ఎం వినియోగించు కోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి మండలం నుండి 10 మంది బెస్ట్ టిఎల్ఎం ల ద్వారా 200 ప్రదర్శనలు ఇచ్చారని,స్టేట్ లెవెల్ ప్రదర్శనకు జిల్లా నుండి 8 మంది ని ఎంపిక చేసి పంపిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్,జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది విద్రోహమే

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

1948 సెప్టెంబర్ 17న వేలాది మందిని అత్యంత క్రూరంగా హత్య చేసిన చీకటి రోజు విలీనమో, విమోచనమో ఎలా అవుతుందని, అది తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చరిత్రను నిర్మించలేని ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలు చరిత్రను వక్రీకరించడం అవివేకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమేనని, ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్రోహ సభలను, నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన... బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం



తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొలిపాక రాజమోళి తండ్రి కొలిపాక మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, బీనపల్లి బాలయ్య, కొలిపాక రామస్వామి, అశోధ అంజయ్య,గుంటి రామచంద్రం,కొలిపాక శ్రీనివాస్, సానగోండ నది, కామెర సంపత్, గుర్రాల వెంకన్న ,సానగొండ ఐలయ్య, సుదగోని సదయ్య గౌడ్, మాచర్ల నర్సయ్య,కొయ్యడ సమ్మయ్య,అహ్మద్ హుస్సేన్ అనగోని సంపత్,కెమెరా రాజీరు, కొలిపాక బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం.

ఇద్దరు వ్యక్తుల అరెస్టు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల కొత్త బస్టాండ్ లో మంగళవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులో తీసుకుని విచారించగా వారి వద్ద 200 గ్రాముల బరువు గల గంజాయి లభ్యమైనదని జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. నిందితులను జగిత్యాల టౌన్ పిఎస్ తరలించినట్లు పేర్కొన్నారు. కుమ్మరపల్లి మండలం కొన సముద్రం,నిజాంబాద్ జిల్లాకు చెందిన తిరుపతి, బుగ్గారం మండలం వెలుగొండ కు చెందిన ఇట్టెం రాహుల్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు..

## యాత్ర దానం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు నూతనంగా చేపట్టిన యాత్ర దానం కార్యక్రమంలో భాగంగా యాత్ర దానం పోస్టర్ ను ఎమ్మెల్యే నివాసం లో మంగళవారం ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో డిఎం కల్పన ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని నవోటెల్ హోటల్‌లో ఎంపవరింగ్ సౌత్ ఏషియన్ ట్రేడ్ యూనియన్ యూత్ లీడర్స్ ఫర్ సేఫ్ అండ్ హెల్తీ వర్క్ పేరుతో జరిగిన అంతర్జాతీయ సదస్సులో సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. దక్షిణాసియాలోని ఏడు దేశాలకు చెందిన ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. కార్మికులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనిస్థలాల కల్పనలో యువ నాయకత్వం పాత్రపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. చిన్న వయసులోనే ఇలాంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదికపై పాల్గొనడం తనకు గర్వకారణంగా ఉందని, ఈ అవకాశాన్ని కల్పించిన ఐఎన్‌టియుసి అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, సెక్రటరీ ఆర్‌జి.చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

